WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఆగస్టు 24, 2024 | సంపుటి - 20 | సంచిక 344 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని

### జెలెన్‌స్కీతో భేటీ.. స్మారక ప్రాంతం సందర్శన



**న్యూఢిల్లీ, నినాదం:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు. భేటీలో ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని అమరుల స్మారక ప్రాంతానికి చేరుకున్న మోదీకి జెలెన్‌స్కీ ఘనంగా స్వాగతం పలికారు.

02



### టీ ఫైబర్‌కు వడ్డీలేని

## రుణం ఇవ్వండి

- రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని రుణం
- కేంద్రమంత్రి సింధియాను కోరిన సిఎం రేవంత్
- ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి

### చెరపలేని మరక..

# వెంకటేశునికే ఎరుక..




## ప్రతీ పనికీ ఓ రేటు

## పెద్దసారే సూపర్ స్టారు

- సబ్ రిజిస్ట్రార్ల నుండి ప్రతినెలా మామూళ్లు
- ఇటీవలి బదిలీల్లోనూ భారీ చేతివాటం
- ఒక్కొక్కరి నుండి రూ 3 నుండి 5 లక్షలట
- కొన్ని జిల్లాల్లో బార్డర్లు దాటని బదిలీలు
- ఆరోగ్య ప్రజాపాలనలో అనారోగ్య పరిస్థితి

(హైదరాబాద్ బ్యూరో నినాదం)

పదేళ్ల గత పాలనలో పాలకుల విధ్వంసం మూలంగా, ప్రభుత్వంలోని పలు శాఖలు అనేక అవినీతి,అక్రమాల అపకీర్తిని మూటగట్టుకున్నాయి. నూతనంగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం భ్రష్టు పట్టిన ఆయా శాఖలతో పాటు అన్ని శాఖల్లోని అవకతవకల్ని సరిచేసారు. సమర్థులైన అధికార యంత్రాంగాన్ని పురమాయించి ఆర్టీసీ, పోలీసు,రెవెన్యూ తదితర శాఖల్ని ఇప్పటికే గాడిలో పెట్టారు. వెరసీ ప్రభుత్వంలోని ప్రతి అధికారీ ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా,అవినీతి రహితంగా పనిచేసేలా చర్యలు చేపడుతున్నారు. కాగా కొందరు వక్రబుద్ధిగల ఉన్నతాధికారుల మూలంగా రిజిస్ట్రేషన్ శాఖపై ఉన్న అపవాదు మాత్రం సదరు శాఖను వీడటంలేదు.

### బదిలీల్లో చిదంబర రహస్యం

ఇటీవలి రాష్ట్రస్థాయి బదిలీల్లో అటెండర్లు,షెరాఫ్,జూనియర్,సీనియర్ అసిస్టెంట్లు, సబ్ రిజిస్ట్రార్లు కలిపి సుమారు రెండు వేల మందికి స్థానచలనం కలిగింది. కాగా ఈ మొత్తం బదిలీల్లో భారీ చేతివాటం జరిగినట్లుగా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఉన్న చోట నిర్ణీత పదవీకాలం ముగియగానే ఒక జిల్లానుండి వేరొక జిల్లా,లేదా కనీసం బ్రాంచీలయినా మారుస్తారు. దానికి భిన్నంగా పారదర్శకతకు నీల్లొదిలి బదిలీల ప్రక్రియను భ్రష్టు పట్టించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా సీనియర్ అసిస్టెట్లు,సబ్ రిజిష్ట్రార్లకు సంబంధించి ఒక్కో పోస్టింగుకు రూ 3 నుండి 5 లక్షలు తీసుకుని వారు కోరుకున్న చోటికి పోస్టింగులు ఇచ్చినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



▸▸తరువాయి 2లో..





### ఆసిఫాబాద్ నుండి అక్రమ రవాణా

### వాంకిడి వాసి...

# పశువుల దోపి

- రెండు ప్రాంతాల్లో పోలీసుల దాడులు
- విముక్తిలోకి 67 జీవాలు
- పాత సిఐదే ధీమా.. అడ్డా గోయగామ..

**ప్రత్యేక ప్రతినిధి, ఆగస్టు 23( నినాదం) :**

ఏళ్ల తరబడి ఆసిఫాబాద్ జిల్లానుండి వేలాది పశువుల్ని అక్రమంగా తరలిస్తున్న దందాకు పోలీసులు చెక్ పెట్టారు. జిల్లాలోని కౌటాల, వాంకిడి పిఎస్ పరిధి గోయగాంలలో అక్రమంగా నిల్వ ఉంచిన పశువులను గురువారం రాత్రి పట్టుకున్నారు. అత్యంత గోప్యంగా తరలించేందుకు భారీ మొత్తంలో సిద్ధం చేసిన సదరు జీవాలను ఎస్సై ఇన్స్‌పెక్టర్ రాణా ప్రతాప్ తన బృందంతో కలిసి స్వాధీనపర్చుకున్నారు.

02

### అవసరమైతే

## పడకలు పెంచండి

- ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్
- నినాదం కథనానికి స్పందన



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు23(నినాదం):** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ఏ ప్రాంతం నుంచి అధికంగా జ్వర పీడితులు వస్తున్నారని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆరా తీశారు. శుక్రవారం 'నినాదం'లో ప్రచురించిన జ్వరాలు ఒంటినొప్పులు శీర్షికన ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. ▸2లో..



# ఉక్రెయిన్ చేరుకున్న ప్రధాని



**మొదటిపేజీ తరువాయి**

అనంతరం మోదీని అలిగనం చేసుకొని అక్కడి నుంచి రష్య దాడిలో మరణించిన చిన్నారుల స్మారక ప్రాంతానికి తీసుకొళ్లారు. వెళ్లే సమయంలో జెలెన్‌స్కీ భుజంపై చేతులు వేసిన మోదీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. అక్కడ మరణించిన చిన్నారులకు మోదీ నివాళులర్పించారు. ఆ తర్వాత రష్యా దాడితో దెబ్బతిన్న ఉక్రెయిన్‌లో ఎలాంటి పరిణామలు చోటు చేసుకున్నాయి. ఎంత మేరకు చిన్నాభిన్నామైందో తెలుపుతూ స్థానిక మ్యూజియంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. కాగా, రష్యా`ఉక్రెయిన్ సంక్షోభం పరిష్కార మార్గాలపై ఇరువురు నేతలు చర్చించనున్నారు. అంతకుముందు రెండు రోజుల పోలెండ్ పర్యటనను ముగించుకున్న ప్రధాని మోదీ.. అక్కడి నుంచి 10 గంటల పాటు రైల్‌ఫోర్స్ వన్ రైలులో ప్రయాణించి ఉక్రెయిన్ చేరుకున్నారు. రష్యా` ఉక్రెయిన్.. పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్న దేశాలు. అలాంటి దేశాల మధ్య యుద్ధం ఆపే దిశగా ప్రధాని మోదీ శాంతిమంత్ర మెయ్యాలని చూస్తున్నారు. అందుకే రష్యాలో పర్యటించిన ఆరు వారాల తర్వాత ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్నారు. 22వ ఇండియా`రష్యా శిఖరాగ్ర సమావేశానికి పుతిన్ ఆహ్వానంతో ఈ ఏడాది జులై 8న మాస్కోలో పర్యటించారు ప్రధాని మోదీ. ఈ సందర్భంగా పుతిన్‌ను మోదీ ఆత్మీయంగా అలింగనం చేసుకోవడం, వారిరువురూ ఆప్యాయంగా మాట్లాడుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో మోదీ రష్యా వైపు ఉన్నారన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. మోదీ రష్యా పర్యటించిన రోజే కీవ్‌లోని ఓ ఆస్పత్రిలో దాడి జరిగింది. రష్యా జరిపిన దాడిలో 37 మంది చిన్నారులు మృతి చెందారు. వారి మరణంపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెలెన్‌స్కీ మోదీపై విమర్శలు గుప్పించారు.

ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య నాయకుడు అక్కడికి వెళ్లి ప్రపంచంలోని అతిపెద్ద క్రిమినల్‌ను కౌగిలించుకోవడం చాలా బాధకరం అని వ్యాఖ్యానించారు. అయినప్పటికీ సమస్యను పరిష్కరించుకోవాలంటే ఘర్షణకు దిగకుండా.. చర్చలు జరిపి పరిష్కరించుకోవాలని మొదటి నుంచి రష్యా`ఉక్రెయిన్‌ల మధ్య సఖ్యత కోరుకుంటున్న మోదీ.. తాజా ఉక్రెయిన్‌లో పర్యటించడంపై ప్రపంచ దేశాలు తాజాగా పరిణామాల్ని ఆసక్తికరంగా గమనిస్తున్నాయి. జెలెన్‌స్కీతో ప్రధాని మోదీ రెండో సారి భేటీ అయ్యారు. తొలిసారి ఈ ఏడాది ఇటలీలోని అపులియాలో జరిగిన జీ7 శిఖరాగ్ర సందర్భంగా జెలెన్‌స్కీని కలిశారు. ఆ సమావేశంలో ఉక్రెయిన్`రష్యా మధ్య నెలకొన్న సమస్యల్ని పరిష్కరించేందుకు భారత్ తన శక్తిమేర ప్రయత్నిస్తోందని, చర్చలు`దౌత్యం ద్వారా శాంతికి మార్గం ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడికి ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో వివాదానికి పరిష్కారం కనుగొనడంలో భారత్ చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉందని జెలెన్‌స్కీకి ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

# వాంకిడి వాసి... పశువుల దోషి

## ఆసిఫాబాద్ నుండి అక్రమ రవాణా



**ప్రత్యేక ప్రతినిధి, ఆగస్టు 23( నినాదం) :**

ఏళ్ల తరబడి ఆసిఫాబాద్ జిల్లానుండి వేలాది పశువుల్ని అక్రమంగా తరలిస్తున్న దందాకు పోలీసులు చెక్ పెట్టారు. జిల్లాలోని కౌటాల, వాంకిడి పిఎస్ పరిధి గోయగాం లలో అక్రమంగా నిల్వ ఉంచిన పశువులను గురువారం రాత్రి పట్టుకున్నారు. అత్యంత గోప్యంగా తరలించేందుకు భారీ మొత్తంలో సిద్ధం చేసిన సదరు జీవాలను ఎస్పీ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తన బృందంతో కలిసి స్వాధీనపర్చుకున్నారు. వాంకిడి వారసంత ప్రాంతంలో 40,శుక్రవారం ఉదయం గోయగాంలో 27 కలిపి మొత్తం 67 జీవాలను వేరు వేరు దాడుల్లో పట్టుకుని సమీప గోశాలలకు తరలించినట్లు సీఐ తెలిపారు. రెండు వేరు వేరు కేసులలో పశువుల అక్రమ రవాణా సాధు జంతువుల సంరక్షణ చట్టం తదితర అంశాల నేపథ్యంలో తొమ్మిది మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.వారిలో అర్బజ్ ఖాన్, ఆయుబ్ ఖాన్, షాదుల్ ఖాన్, షేక్ సమద్, అబ్దుల్ ఖాన్, షేక్ సాదిక్, షేక్ షబ్బీర్, రియాజ్ సులేమాన్, నబీ, షేక్ అజీమ్ తదితరులు ఉన్నట్లు సమాచారం. వీరి వెనక ఎవరున్నారనేది ఇన్వెస్టిగేషన్లో తేలనుంది.

### అందరికీ తెలిసినోడు, అధికారులకు దొరకనోడు ...?

పశువుల అక్రమ రవాణా సూత్రధారి,పాత్రధారి ఒక్కడే. అది అక్కడి అందరికీ తెలుసు.అయినా అధికారులెవరికీ దొరకడు. నిత్యం పదుల సంఖ్యలో పశువుల వాహనాల జిల్లా దాటిస్తూ పలువురి జేబులు నింపటం అక్కడ అతి సాధారణంగా మారింది. ఈ క్రమంలో గురువారం రాత్రి,శుక్రవారం ఉదయం పట్టుబడ్డ జీవాల అక్రమ రవాణా యత్నంలో సైతం వాంకిడి వాసిదే కీలక పాత్రని తెలిసింది.

### అసలు ఎవరీ వాంకిడి వాసి?

ఈ అక్రమ దందా ప్రస్థానం,పార్టనర్లు,సహకరించిన,ఇంకా అండగా నిలుస్తున అధికారులెవరు ? పంచుతున్న మామూళ్లు తదితర మరిన్ని వివరాలు... నినాదం తరువాతి సంచికలో ....





## ముందు కాంగ్రెస్ పెద్దల ఇళ్లు కూల్చండి

**తరవాతే సామాన్యుల జోలికి వెళ్లండి: కెటిఆర్**

హైదరాబాద్:

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల పరిధిలో అక్రమంగా ఉన్న భవనాలన్నీ కూల్చాల్సిందే.. నేతల భవనాలను కూల్చిన తర్వాత సామాన్యులవి కూల్చాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల దాడులు, పోలీసు నిర్లక్ష్య వైఖరిపై రాష్ట్ర డీజీపీని కేటీఆర్, సీనియర్ నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తన ఇల్లు బఫర్ జోన్ పరిధిలోని లేదని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెబుతున్నారని ఓ మీడియా ప్రతినిధి కేటీఆర్‌ను ప్రశ్నించగా.. ఆయన ఈ విధంగా బదులిచ్చారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌లో ఉన్న నిర్మాణాలను మొదట కూల్చడం ప్రారంభించండి.

## అత్యాచార నిందితుడు రాయ్‌కు కస్టడీ

### 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి కోర్టు ఆదేశం

**కోల్‌కతా:**

వైద్య విద్యార్థినిపై హత్యాచారం కేసులో ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. సీబీఐ కస్టడీ ముగియడంతో అధికారులు నిందితుడిని భారీ భద్రత మధ్య సీల్దా సివిల్ అండ్ క్రిమినల్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయస్థానం సంజయ్‌రాయ్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో.. పోలీసులు అతడిని జైలుకు తరలించనున్నారు. అలాగే, సంజయ్ రాయ్‌కు పాలీగ్రాఫ్ పరీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక కోర్టు అనుమతి మంజూరు చేసింది.

## నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన బస్సు

**14మంది భారతీయ పర్యాటకుల మృతి**

ఖాట్మండ్:

నేపాల్‌లో మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. భారత పర్యటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 14 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్ లోని పొఖారా నుంచి కాఠ్‌మాండూ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి మర్స్యాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో ఇప్పటివరకు 16 మందిని కాపాడగా.. మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడిరచాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు.

# టీ ఫైబర్‌కు వడ్డీలేని రుణం ఇవ్వండి



న్యూఢిల్లీ :

టీ ఫైబబైర్ ప్రాజెక్టును భారత్ నెట్ ఫేజ్ 3గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాకు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్ర టెలికం, కమ్యునికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో భేటీ అయ్యారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు, మండలాలు, జిల్లాలకు నెట్‌వర్క్ కల్పించడమే టీ ఫైబర్ లక్ష్యమని కేంద్ర మంత్రికి వివరించారు. 65,000 ప్రభుత్వ సంస్థలకు జీ2జీ, జీ2సీ సేవలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 63 లక్షల గృహాలకు, పట్టణ ప్రాంతాల్లో 30 లక్షల గృహాలకు నెలకు కేవలం రూ.300కే ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఈ`ఎడ్యుకేషన్ సేవలు అందించడం టీ ఫైబర్ లక్ష్యమని చెప్పారు. టీ ఫైబర్ అమలుకుగానూ జాతీయ ఆప్టికల్ ఫై బైర్ నెట్ వర్క్ (ఎన్‌ఎఫ్‌ఓఎన్) మొదటి దశ మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి త్వరగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఎఫ్‌ఓఎన్ మొదటి దశ నుంచి భారత్ నెట్ మూడో దశకు మార్చడానికి తెలంగాణ గవర్నమెంట్ పంపించిన డీపీఆర్‌ను ఆమోదించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న భారత్ నెట్ ఉద్యమి ప్రోత్సాహక పథకాన్ని టీ ఫైబర్ కు వర్తింపజేయాలన్నారు. అదే విధంగా.. టీ ఫైబర్ ఇంప్లిమెంట్‌కు రూ.1779 కోట్ల మేర వడ్డీ లేని దీర్ఘకాలిక రుణాన్ని ఇవ్వాలని ఈ సందర్భంగా జ్యోతిరాదిత్యా సింధియాకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

### ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ముఖ్యమంత్రి రేవంత్

**మల్లికార్జున ఖర్గే, రాహుల్, కేసి వేణు గోపాల్‌తో భేటీ**

**మంత్రివర్గ విస్తరణ, పిసిసి చీఫ్ ఎంపికపై చర్చించినట్లు సమాచారం**

ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. శుక్రవారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్‌తో తెలంగాణ పీసీసీ ప్రెసిడెంట్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. నూతన పీసీసీ ఎంపిక, క్యాబినెట్ విస్తరణ, వరంగల్లో సభ నిర్వహించే అంశాలపై రాహుల్ గాంధీతో నేతల చర్చించినట్లు తెలుస్తోంది. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతల్లో ఒకరికి పీసీసీ పదవి దక్కే అవకాశం ఉంది. అలాగే క్యాబినెట్ విస్తరణలో పలు సామాజిక వర్గాలను తీసుకునే అంశంపైనా చర్చిస్తున్నట్లు సమాచారం. ఈ నెలలోనే వరంగలలో సభ పెట్టే యోచనలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సభకు రాహుల్ గాంధీ రావాలని నేతలు కోరనున్నారు. సీఎం దక్షిణ తెలంగాణకి చెందిన వ్యక్తి కావడంతో ఉత్తర తెలంగాణ నేతకి పీసీసీ చీఫ్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని సమాచారం. సీఎం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతలకే పీసీసీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి ఒక్కో పేరుతో షార్ట్ లిస్ట్ సిద్ధం చేసినట్టు సమాచారం. ఎస్సీ సామాజికవర్గం నుంచి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్.. ఎస్టీ సామాజిక వర్గం నుంచి బలరాం నాయక్.. బీసీ సామాజిక వర్గం నుంచి మధు యాష్కీ పీసీసీ చీఫ్ రేసులోకి వచ్చారు. మరి వీరిలో ఎవరికి పదవి దక్కుతుందో చూడాలి. దాదాపుగా నేడు అధిష్టానం ఖరారు చేస్తుందని అంతా భావిస్తున్నారు.అలాగే కేబినెట్ విస్తరణపై కూడా అధిష్టానంతో చర్చిస్తున్న నేపథ్యంలో... తాజాగా మంత్రి మండలిలోకి మరో నలుగురిని తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారి జాబితా అయితే చాలా పెద్దగానే ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్న వారిలో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, శ్రీహరి ముదిరాజ్, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలునాయక్, రామచంద్రనాయక్ తదితరులున్నారు. కొత్తగా కోదండరామ్ ఎమ్మెల్సీ కావడంతో ఆయనకు కూడా అవకాశం ఉందని అంటున్నారు.

# చెరపలేని మరక.. వెంకటేశునికే ఎరుక..

**మొదటిపేజీ తరువాయి**




మచ్చుకు హైదరాబాద్,మేడ్చల్,రంగారెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో జరిగిన బదిలీల్లో అక్కడికక్కడే పోస్టింగులిచ్చారు. కరీంనగర్ జిల్లాలో సైతం 15 మందికిగానూ,ముగ్గురిని అదే హెడ్ క్వార్టర్ లో ఉంచారు. ఈ తరహా వ్యవహారంతో పై ఆరోపణలకు బలం చేకూరుతోంది.

### చక్రం తిప్పుతున్న ఆ ముగ్గురు...

ఇక ఈ ఉన్నతాధికారిని నడిపించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి, అనేక ఆరోపణలతో తాజాగా బదిలీ అయిన ఓ అధికారి,తనకు మిత్రులయిన హైదరాబాద్ కు చెందిన ఓ ఇద్దరు నేతలు సిద్ధంగా ఉంటారు. ఏ స్థాయి అధికారినుండి ఎలా,ఎంత ఇప్పించాలనేది వీరికి వెన్నతో పెట్టిన విద్యగా ప్రతీతి. సదరు ఉన్నతాధికారి సైతం ఈ ముగ్గిరి డైరెక్షన్ లోనే అన్ని వ్యవహారాలూ సాగిస్తాడనేది అక్కడి అందరి మాట.

### నో ఆడిటింగ్..

సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి సంబంధించి ప్రతీ మూడు నెల్లకోసారైనా డాక్యుమెంట్ల ఆడిటింగ్ అనివార్యంగా ఉంటుంది. అలాంటిదేదీ ప్రస్తుతం జరగటంలేదు. ఈ ఉన్నతాధికారి అండతోనే రాష్ట్రంలోని కొందరు సబ్ రిజిస్ట్రార్లు నిబంధనలకు విరుద్ధంగా వందలాది డాక్యుమెంట్లు చేస్తున్నారనే ఆరోపణ ఉంది. పెద్దపల్లి జిల్లా రామగుండం తాజా,మాజీ సబ్ రిజిస్ట్రారుకు సంబంధించి ఇటీవల బయటపడ్డ తతంగమే దీనికి ఓ చక్కటి ఉదాహరణగా నిలిచింది.

### కొడుకు చదువు బాధ్యతా కింది స్థాయి అధికారులదే !

సదరు ఈ ఉన్నతాధికారి పుత్రుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మెడిసిన్ చదువుతున్నాడు. అడ్మిషన్ మొదలు పూర్తి చదువు భారమంతా కింది స్థాయిలోని వివిధ అధికారులు భరించాల్సిందేనట.లేదంటే భాగస్వామ్యం కాని అధికారులకు ఆయన ఆశీర్వాదం ఉండకపోగా విధుల్లో ఇతర సమస్యలూ తలెత్తుతాయని పలువరి భయం. ఈ విధంగా సదరు ఆ ఉన్నతాధికారి లీలలు అన్నీ ఇన్నీ కాదని సర్వత్రా విని పిస్తున్న వాదన. కాగా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖకు అంటుకున్న మునుపెన్నడూ లేని ఈ " చెరపలేని ఈ మరక.... ఆ వెంకటేశ్వరునికే ఎరుక " అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## అవసరమైతే పడకలు పెంచండి

శుక్రవారం 'నినాదం'లో జ్వరాలు ఒంటినొప్పులు శీర్షికన కథనం ప్రచురితమయింది. పెద్దపల్లి ఆసుపత్రిలో పడకల సౌకర్యం కంటే రోగులు అధికంగా రావడంతో అధికారులు మడత మంచాలు వేశారు. నినాదం ఈవిషయాన్ని ప్రస్తావించిన నేపథ్యంలో కలెక్టర్ శ్రీహర్ష ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వందల సంఖ్యలో అవుట్ పేషెంట్లు వస్తున్న విషయం తెలుసుకున్న కలెక్టర్ వీరంతా ఏ ప్రాంతాల నుంచి వస్తున్నారో నివేదిక ఇవ్వాలని ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీధర్ ను ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో 72 మంది ఇన్ పేషెంట్లు ఉన్నట్లు అధికారులు కలెక్టర్ తెలుపగా అవసరాన్ని బట్టి పడకల సంఖ్య పెంచాలన్నారు. ఆసుపత్రిలో జనరల్ వార్డ్, ఐసియూ, ఆపరేషన్ థియేటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో అవసరమైతే అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణం అవుతున్న ఆయుష్ కేంద్రం పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఇతర అధికారులున్నారు.

## బెయిల్ కోసం కేజ్రీకి తప్పని ఎదురుచూపులు

### 5వతేదీకి విచారణ వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ:

సీబీఐ నమోదు చేసిన ఎక్సైజ్ పాలసీ కేసులో బెయిలు కోసం ఢల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సెప్టెంబర్ 5వ తేదీకి సుప్రీంకోర్టు శుక్రవారం వాయిదా వేసింది. దీంతో బెయిల్ కోసం కేజ్రీవాల్ మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి ఎదురైంది. సీబీఐ అరెస్టును సవాలు చేస్తూ ఒక పిటిషన్, బెయిలు కోరుతూ మరో పిటిషన్‌ను కేజ్రీవాల్ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు చేశారు. ఈ పిటిషన్లలో ఒక దానికి సీబీఐ తన స్పందన తెలియజేయగా, రెండో పిటిషన్‌కు స్పందన తెలియజేసేందుకు మరింత వ్యవధి కావాలని కోర్టును కోరింది. దీంతో రెండో పిటిషన్‌పై సీబీఐ సమాధానం సమర్పించేందుకు కోర్టు వారం రోజులు గడువు ఇచ్చింది. ఢల్లీ ఎక్సైజ్ పాలసీ 2021`22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో గత మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసింది. దీనికి ముందు 2023 ఫిబ్రవరిలో ఢల్లీ ఎక్సైజ్ పాలసీ రూపకల్పన, అవకతవకల ఆరోపణలపై సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది.కాగా, కీలకమైన ఢల్లీ అసెంబ్లీ ఎన్నికలు 2025 ప్రథమార్థంలో జరగాల్సి ఉన్నాయి. 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 అసెంబ్లీ స్థానాల్లో 62 అసెంబ్లీ స్థానాల్లో 'ఆప్' విజయకేతనం ఎగురవేసింది. బీజేపీ కేవలం 8 సీట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవకుండానే చతికిలపడింది.

## రుణమాఫీపై కావాలనే బిఆర్ఎస్ యాగీ

**గతంలో లాగా అప్పులు చేసి పెట్టడం లేదు**

**కెసిఆర్ ప్రభుత్వంలా మోసం చేయట్లేదు**

**తన ఫామ్‌హౌజ్ అక్రమమైతే కూల్చేయవచ్చు**

**మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి**

హైదరాబాద్:

ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలు అమలు చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్నప్పటికీ హామీలు అమలు చేశామన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటికి రాష్ట్రం రూ.7.19 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. ధనిక రాష్ట్రమని చెప్పి కేసీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు. మేం ఇతర ఖర్చులన్నీ తగ్గించుకొని ప్రజలకు రుణమాఫీ చేశాం. ఇప్పటికే 22 లక్షలమంది రైతులకు రూ.2 లక్షల లోపు రుణలు మాఫీ చేశాం. దేశంలో ఏ రాష్ట్రం కూడా చేయని విధంగా రుణమాఫీ చేశాం. ఇప్పటికే రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమయ్యాయి. మిగిలిన రైతుల ఖాతాల్లో మరో రూ.12 వేల కోట్లు త్వరలోనే వేస్తాం. గత కేసీఆర్ ప్రభుత్వంలా మేం మోసం చేయట్లేదు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను రెండుసార్లు మోసం చేసింది. రూ.లక్ష రుణమాఫీ విడతల వారీగా చేస్తామని చెప్పి ఐదేళ్లలో కూడా చేయకుండా.. ఎన్నికల ముందు కొందరికే రుణమాఫీ చేశారు. ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని మేం పదే పదే చెప్పాం. దానిని దృష్టిలో ఉంచుకొని భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. 18 రాష్ట్రాల రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి.. కొత్త ఆర్వోఆర్ తీసుకొస్తున్నాం. తెలంగాణ ఆర్వోఆర్.. దేశానికే మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. హైడ్రాను మంచి ఉద్దేశంతోనే తెచ్చాం. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలోని నిర్మాణాలకు అనుమతించేది లేదు. అలాంటి కట్టడాలను కూల్చివేస్తున్నాం. అవన్నీ గత ప్రభుత్వ హయాంలో జరిగిన నిర్మాణాలు. హిమయత్ సాగర్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్ పరిధిలో నా ఫామ్‌హౌజ్ ఉందని భారాస మీడియా బురద జల్లుతోంది. కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ చేస్తున్నా.. నా ఇల్లు అక్రమంగా ఉంటే.. వెంటనే కూల్చివేయాలని హైడ్రా కమిషనర్‌ను ఆదేశిస్తున్నా. మా అధికారులకు బదులు మీరే వెళ్లి కొలవండి. అక్రమం అని తేలితే.. కూల్చేయండని పొంగులేటి అన్నారు.

# సంపాదకీయం

## అప్పుల్లోకి నెడుతున్న ఉచిత పథకాలు !

రుణమాఫీపై రచ్చ నడుస్తోంది. ఉచిత బస్సు పథకంపైనా విమర్శలు వస్తున్నాయి. ఆధునికంగాఅభివృద్ది చెందుతున్న ఈ కాలంలోనూ ఇంకా ఉచిత పథకాలతో ఓటు బ్యాంక్‌ను రూపొందించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఇలా చేసినప్పటికీ తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ మట్టి కరిచారు. ప్రజలు తాత్కాలిక తాయిలాలకు ఓటేయరని ఈ రెండు రాష్ట్రాల్లో ఫలితాలు నిరూపించాయి. అయినా ఇంకా వీటిచుట్టే పాలకులు తిరుగుతున్నారు. తాజాగా దళితబధు అమలు చేయాలంటూ కొందరు ప్రజాభవన్ ముట్టడికి యత్నించారు. రైతు రుణమాఫీపై రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ గురువారం ఆందోళనలకు దిగింది. ఇలా తమ థకాలను అమలు చేయాలని రెచ్చగొట్టేలా చేస్తున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాంటి ప్రయత్నాల్లోనే ఉన్నారు. ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైకాపా ఒకే రకమైన రాజకీయంతో సాగుతున్నారు. నిజానికి ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని ప్రశ్నించడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోవడం ఖాయం. ఇప్పటికే తెలంగాణ, ఎపిల్లో ఇలాంటి దుస్థితి నెలకొంది. కోలుకోలేని విధంగా రెండు తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోయాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు. బిసిలకు లక్షరూపాయల పథకం, దళితబందు పేరుతో పదిలక్షల పందేరం అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకుని రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా అప్పుల్లో కూరుకునేలా చేశారు. దీనికి ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ది పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ది కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదల పేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయ పడినందున మనం అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణులు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఢల్లీ, కర్నాటకలో ఇలా హామీలు గుప్పించి అధికారం పొందారు. కానీ ఇదే సందర్భంలో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. ప్రజలే ఈ విషయంలో సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్ధంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. అలా వచ్చిన సూచనలను పార్లమెంటు ముందు పెడితే అక్కడ చర్చించి అయినా చట్టం చేస్తారేమోనని భావించాలి. ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు గుర్తించి వారిని పైకి తీసుకుని రావడంలో తప్పు లేదు. చిన్నచిన్న పరికరాల లాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించ కూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్ధతకు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అందుకే ఉచితాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవాలి.

## కెమెరాకే ట్రిక్కులు నేర్పిన రాజన్ బాబు



**ఆగస్టు 24... కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు వర్ధంతి**

అద్భుతమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, గొప్ప సన్నివేశాలు, అపురూప సంఘటనలు, మనసు దోచే దృశ్యాలు, ఆలోచింప జేసే రూపాలు... అరుదైన చిత్రాలు...వెరసి ఫొటోగ్రఫీ. వెలకట్టలేని దృశ్యాలను పదికాలాల పాటు పదిలంగా మన కళ్ల ముందు ఉంచేది ఫొటో. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పడం సాధ్యం. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. అలాంటి శక్తిని వశం చేసుకుని ఫొటోతో అద్భుతాలు సృష్టించిన కెమెరా మాంత్రికుడు బండి రాజన్ బాబు. కెమెరాకే ట్రిక్కులు నేర్పిన నేర్పరి రాజన్ బాబు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన రాజన్ బాబు తెలంగాణకు చెందిన వారు కావడం గర్వకారణం. బండి రాజన్ బాబు (ఫిబ్రవరి 9, 1939 – ఆగస్టు 24, 2011) ప్రఖ్యాత ఛాయా చిత్రకారులు. దృశ్య ప్రధానమైన ఛాయాగ్రహణంలో పేరు తెచ్చుకొన్న బండి రాజన్ బాబు 1939, ఫిబ్రవరి 9 న కరీంనగర్ జిల్లా కోరుట్లలో జన్మించారు. రాజన్ బాబంటే తొలుత గుర్తుకు వచ్చేవి అరకు లోయల్లో తీసిన బొండా గిరిజన మహిళల అగణిత ఛాయా చిత్రాలు.

బాల్యంలో రంగులు వేయడం, చిత్రాలను గీయడం పట్ల ఆసక్తిని కనబరిచిన రాజన్ బాబు, మంచి చిత్రకారుడు కావల్సి ఉండగా, కుంచె నుండి కెమేరాకు మారడం యాదృచ్ఛికం. బాల్యం నుంచి చిత్రకళ పై మక్కువ ఉన్న రాజన్, 7వ తరగతి చదువుతున్నప్పుడు తన కజిన్ బహుకరించిన సాధారణ కొడాక్ 620 కెమేరాతో తీసిన చిత్రాలు పెక్కుమంది ప్రశంసలు అందుకొని రాజన్ లోని ఛాయాగ్రాహకుడిని వెలికి తీసింది. హైదరాబాదులోని జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో కమర్షియల్ ఆర్ట్ (వ్యాపార చిత్రకళ) లో డిప్లొమా కోర్స్ లో చేరిన సమయంలో, రాజన్ బాబు ప్రఖ్యాత ఛాయాగ్రహకుడు దివంగత రాజా త్రయంబక్ రాజా బహదూర్ ను కలవటం జరిగింది.

రాజా త్రయంబక్ రాజా, రాజన్ బాబును కుంచె స్థానంలో కెమేరా పట్టుకోమన్న సలహా రాజన్ జీవితాన్ని మలుపు తిప్పింది. 5 సంవత్సరాల డిప్లొమా చేసి, కళాశాలలో డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడయి, కళాశాల యాజమాన్యం మెప్పు పొంది అదే కళాశాలలో అధ్యాపకుడిగా చేరాడు. తరువాత ఇక్రిశాట్ లో సైంటిఫిక్ ఫొటొగ్రాఫర్ గా పనిచేశారు. 1978 లో తన ఫొటో స్టుడియో స్థాపించి, రాజన్ స్కూల్ ఆఫ్ ఫొటోగ్రఫీ ప్రారంభించి ఎందరో విద్యార్థులను నిపుణులైన ఛాయా గ్రహకులుగా తీర్చిదిద్దాడు. ఛాయాగ్రహణంలో రాజన్ తొక్కిన కొత్త పుంతలు తనకు దేశీయ, అంతర్జాతీయ గుర్తింపు తెచ్చింది. 1987లో నగ్న చిత్రాలపై ఛాయాచిత్ర కళాకృతులను సమర్పించి రాయల్ ఫోటోగ్రఫీ సొసైటీ ఫెలోషిప్ పొందాడు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడెమీ ఆఫ్ ఫోటోగ్రఫీ కార్యదర్శిగా ఉంటూ, భగవాన్ దాస్ తర్వాత లెన్స్ లైట్ అనే ఛాయాగ్రాహక పత్రికకు సంపాదకత్వం వహించారు. డిజిటల్ ఛాయాగ్రహణానికి ముందు ఛాయాచిత్రాలు డార్క్‌రూం (చీకటి గది) లోనే స్థిర రూపం దాల్చేవి. నెగటివ్ లు వృద్ధి చేయటానికి, స్థిరపరచడానికై రాజన్ తానే రూపొందించుకొన్న రసాయనిక సూత్రం పై ద్రవణాలు కలిపి డెవలపర్ తయారు చేసి, నెగటివ్ లను స్థిరపరిచేవారు. ఈ విధానంలో...చిత్రంలో, నలుపు, తెలుపులను ప్రస్ఫుటంగా చూపే హైడ్రోక్వినాన్ లేకుండా కేవలం మెటల్ తోనే ఫిల్మ్ ను వృద్ధిపరచి, స్థిరపరచి, నలుపు తెలుపులో ఎన్నో కళాఖండాలు సృష్టించారు. ఇది రాజన్ ప్రతిభకు నిదర్శనం. ఫొటొషాప్ లాంటి సాఫ్ట్వేర్లు లేని సమయంలో కూడా రాజన్ అద్భుతాలు చేశారు. తన కళా నైపుణ్యంతో తన ఛాయా చిత్రాలను పలు మార్లు వన్ మాన్ షో లో ప్రదర్శించి, పలువురి ప్రశంసలందుకున్నరు.

రాజన్ తీసిన నగ్న చిత్రాలలో రసికత ఉంటుంది కాని అసభ్యతకు చోటు ఉండదు. అందుకే అవి రసజ్ఞుల ప్రశంసలు పొందాయి. కొడాక్ 620 తో మొదలుపెట్టిన రాజన్, తన విద్యార్థులకు ఛాయా గ్రహణ పాఠాలలో భాగంగా బోధించ టానికై, చాలా కెమేరాలు సేకరించారు. వాటిలో ఛాయాచిత్ర కారులలో హోదాకు చిహ్నమైన Hasselblad-medium-format camera కూడా ఉంది. ఫిల్మ్ కెమేరా Asahi Pentax నుంచి, ఛాయాగ్రహణం డిజిటల్ దిశగా సాగిన పయనంలో రాజన్ Canon 400D వాడేవాతు. ఛాయాగ్రహణ శాఖలలో ఒకటైన ఇండస్ట్రియల్ ఫోటోగ్రఫీలో కూడా రాజన్ తన సత్తా చూపారు. నగ్న చిత్రాలకు, అసభ్య చిత్రాలకు మధ్య ఒక గీత ఉంటుంది అనేవారు రాజన్ బాబు. ఛాయాగ్రహణం ఒక భాషైతే, అందులోని వ్యాకరణమే Composition, Color, Space, Form, Proper Exposure, Angle and Light అని వివరించే వారు. ఈ మెళకువ గ్రహించిన వాడు మంచి ఛాయాగ్రాహకు డవుతాడని రాజన్ అంటుండే వారు. పిక్టోరియల్ ఫొటొగ్రఫీలో తనదైన ముద్ర వేసిన రాజన్ బాబు 2011, ఆగష్టు 24 న తన 73వ ఏట, అనారోగ్యంతో, హైదరా బాదులో మరణించారు. రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ వేదికలపై ఫోటో ప్రదర్శనలు ఏర్పాటు చేసి, లెక్కకు మించిన అవార్డులు, బహుమతులు సొంతం చేసుకున్న రాజన్ బాబు ఫోటోగ్రఫీ కళాకారునిగా చిరకాలం గుర్తుండి పోతారు.



**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## బిజెపిలో ఎదగలేకపోతున్న కొత్త తరం

### మోడీ ద్వయం గుప్పిట్లో పార్టీ యత్రాంగం

న్యూఢిల్లీ, నినాదం:

భారతీయ జనతాపార్టీ ఇప్పుడు కొత్త రూపు సంతరించుకుంటోంది. నవతరం ముందుకు రావడంతో సిద్ధాంతపరమైన నిబద్దతలకు అవకాశం లేని కొత్త తరం దూసుకు వస్తోంది. దీనికితోడు గత దశాబ్దకాలంగా మోడీకి తిరుగులేదన్నట్లుగా పార్టీని గుప్పిట పెట్టుకున్నారు. దీంతో ఇప్పుడు మోడీ తరవాత ఎవరంటే... సమాధానం లేదు. అధికారమే పరమావధిగా ఇందులోని నేతలు ఆరాట పడుతున్నారు. గత పదేళ్లుగా పాదం మోపిన మోడీ ద్వయం ఇక పార్టీలో తమకు తిరుగులేని విధంగా చేసుకున్నారు. విధాన నిర్ణయాలన్నీ ఇప్పుడు కేవలం మోడీ ద్వయం కనుసన్నల్లోనే సాగుతున్నాయి. వారిని కాదని ఏ ఒక్క నిర్ణయం కూడా జరగడం లేదు. గడ్కరీ లాంటి సీనియర్ నేతల మాటలకు కూడా విలువ లేదని మొన్న పార్లమెంట్ సమావేశాల చర్చ సందర్భంగా తేలిపోయింది. ఆయన సూచించిన బీమా పథకాల జిఎస్టీని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. ఇకపోతే అంతేగాకుండా పాతతరం నేతలకు మెల్లగా ఉద్వాసన పలికారు. ఇందులో భాగంగా వాజ్‌పేయ్, అద్వానీ నాటి నేతలను గౌరవంగా పక్కకు తప్పించారు. ఈ క్రమంలో ఇప్పటికే అద్వానీ వృద్ధాప్యం కారణంగా ఇంటికే పరిమితం అయ్యారు. ఆయనకు కనీసం రాష్ట్రపతి పదవి కూడా కట్టబెట్టకుండా కక్ష తీర్చుకున్నారు. అలాగే మురలీమనోహర్ జోషి, సుమిత్రా మహాజన్ లాంటి వారు దూరంగా ఉన్నారు. సుష్మాస్వరాజ్, అరుణ్ జైట్లీ లాంటి వారు గతించారు. ఉపరాష్ట్రపతిగా పదవీ విరమణ చేయడంతో వెంకయ్య నాయుడు ఇక పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనలేకుండా చేశారు. ఇక మిగిలిందల్లా..రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు మాత్రమే. ఇప్పటికే శతృఘ్న సిన్హా, యశ్వంత్ సిన్హాలు బయటకు పోయారు. అరుణ్ శౌరి లాంటి వారు అడ్రస్ లేదు. మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కూడా మధ్యప్రదేశ్నుంచి కేంద్రంలోకి రప్పించారు. ఈ క్రమంలో రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఈ దఫా వరకు మంత్రులుగా కొనసాగుతారు. తరవాత వీరు కూడా పార్టీకి దూరం కావడం ఖాయమని గుర్తించాలి. ఇప్పటికే పార్టీలో వీరికి పెద్దగా ప్రాధాన్యం లేదు. ఈ క్రమంలో పార్టీ పునర్వ్యవస్తీకరణ తీరు చూస్తే మనకు వారి వ్యూహం అర్థం కాగలదు. అనేక సంవత్సరాల పాటు ఏర్పడిన వరుస ఖాళీలను భర్తీ చేయకుండా, అత్యున్నత స్థాయి పార్టీ వేదికలను పునర్వ్యవస్థీకరించింది. పార్లమెంటరీ బోర్డులోనూ, కేంద్ర ఎన్నికల కమిటీలోనూ కొన్ని కొత్త మొఖాలు చేరాయి. అతిరథమహారథులు అనుకున్నవారంతా పక్కకుపోయారు. ఆరెస్సెస్‌కు వీరవిధేయుడైన నితిన్ గడ్కరీని తొలగించడం ఇప్పటికైతే జరక్కపోవచ్చు. ఆయనకు స్వతంత్రంగా పనిచేసుకొనే మంత్రి అనీ, సమర్థుడనీ విపక్షాల్లో సైతం మంచిపేరున్నది. రాష్ట్రస్థాయిని దాటి వేగంగా జాతీయస్థాయికి ఎదిగిపోతున్న యోగి ఆదిత్యనాథ్‌కు అడ్డుకట్టవేయాలంటే మరో ఠాకూర్ నాయకుడు ఉండాల్సిందే కదా అని కొందరు అంటున్నారు. పార్టీలోని మిగతావారంతా మోదీ, అమిత్ షా తరువాతేనని స్పష్టం చేయదల్చుకున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ రాజకీయ ప్రయోజనాలను నిలబెట్టు కుంటూనే పార్టీలో తమ పట్టును మోడి, అమిత్ షాలు నిలుపుకున్నారు. మధ్యప్రదేశ్ చౌహాన్‌ను వదిలేయడం వెనుక పార్టీకి కొత్తరక్తం అవసరం కంటే, పాతతరాన్ని వదిలించుకొనే లక్ష్యం కనిపిస్తోంది. యూపీ యోగిని ప్రమోట్ చేయకుండా పార్టీ పెద్దలిద్దరూ వదిలేస్తారని ఎవరూ అనుకోలేదు. ఇప్పుడు యోగి విజయంతోనే, రేపు మోదీ అంటూ మొన్నటి యూపీ ఎన్నికల్లో అమిత్ షా బహిరంగంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మోదీ తరువాత ఆయనే అని అంతా అనుకుంటున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ చర్యద్వారా ఆయనకూ, ప్రజలకూ స్పష్టమైన సందేశం ఇవ్వదల్చుకున్నట్టుంది. ఈశాన్యం నుంచి శర్బానంద్ సోనోవాల్ ఎంపిక వెనుక కూడా రాజకీయాలు ఉన్నాయి. సోనోవాల్‌కు స్థానం కల్పించడమంటే అసోం సిఎం శర్మను హద్దుల్లో ఉంచడం కోసమే అని అర్థం చేసుకోవాలి. పార్టీలో తమ ఆధిపత్యంతో సాగేలా చర్యలు తీసుకున్నారు. కొందరు కొత్తతరం నేతలకు అవకాశాలు ఇచ్చారు. తెలంగాణ నుంచి లక్ష్మణ్‌కు అవకాశం ఇవ్వడం ఇందులో భాగమే. ఇకముందు అనేక రకాల మార్పులు చోటుచేసుకోగలవు.



## (ఆధ్యాత్మిక చింతన)

## ఆశీర్వాద బలం!

మన ఆచార వ్యవహారాల్లో శుభప్రద ఆకాంక్షలకు, ఆశీర్వచనాలకు ఉన్నత స్థానం ఉంది. మనస్ఫూర్తిగా అందించే దీవెనలు ఫలిస్తాయి. నైర్మల్యంతో, త్రికరణశుద్ధిగా ఉచ్చరించే పదాలు మంత్రాలవుతాయి. క్రియలుగా మార్పు చెందుతాయి. విత్తనాలు నాటిన తర్వాత మంచి ఆలోచనలూ, నడవడికా ఉన్న వ్యక్తులు స్పృశించిన నీళ్లు చల్లితే అవి శీఘ్రగతిన మొలకెత్తాయని, మామూలు జలంతో పెరిగే మొక్కల కంటే ఏపుగా పెరుగుతా యంటారు పెద్దలు. ప్రతి దాంట్లో మనకు తెలియని విషయం ఏదో దాగి ఉందంటారు పెద్దలు. అది పంచభూతాలకూ వర్తిస్తుంది. మంత్రాలకు ప్రాథమిక ఆధారం ఇది. శుభభావనలతో కూడిన మంత్రం మన చుట్టూ గుణాత్మకమైన మార్పును కలగజేస్తుంది. గాయత్రీ తదితర మంత్రాల ఉచ్చారణతో ఒక ప్రత్యేక `ఎలక్ట్రో డైనమిక్ ఫీల్డ్ ఏర్పడుతుంది. ఎంత అధిక సంఖ్యలో మంత్రం పునశ్చరణ చేస్తే అంతగా ప్రభావం ఉంటుంది. విశ్వశాంతికి అదే మూలమవుతుంది.



## కోల్‌కతా హత్యాచార ఘటనతో భయం

### హాస్టళ్లు వదిలి వెళ్లడంతో ఆస్పత్రి ఖాళీ

కోల్‌కతా :

కోల్‌కతా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లుగా సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఆగస్టు 9 తర్వాత చాలామంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్ధరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలినవారు కూడా క్యాంపస్‌ను వదిలివెళ్లారు. ప్రస్తుతం 17మందిమి మాత్రమే ఉన్నాం.. మాకూ భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సివస్తోంది. నైట్ డ్యూటీ చేస్తున్న సమయంలో ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతగా అనిపిస్తోందని అంటూ విద్యార్థులు వాపోతున్నారు.



## విద్యార్థులు చదువులో రాణించి మెరుగైన ర్యాంకు సాధించాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా ఆగష్టు 23 నినాదం న్యూస్**

విద్యార్థులు చదువులో రాణించాలని మెరుగైన ర్యాంకు సాధించాలని కష్టపడి చదివి సమాజానికి మంచి మార్కులు పొంది పేరు తీసుకురావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం సాకేత్ లోని అనీష్ డిగ్రీ కళాశాలలో విశాల్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన జాబ్ మేళా లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి జాబ్ మేళా లు మరెన్నో ఏర్పాటు చేసి ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ఏఎస్ రావు నగర్ డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, బండారి అఖిల్ రెడ్డి,మహేష్ గౌడ్, రహీం, కాలేజ్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలుకునూరి తులసి రెడ్డిని అభినందించిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటకు చెందిన పలుకునూరి తులసి రెడ్డి యూరప్ ఖండంలోని ఎత్తైన మౌంటెన్ పర్వతాన్ని అధిరోహించాడు. ఈనెల 11వ తారీఖున శిఖరంను అధిరోహించడం ప్రారంభించి ఆగస్టు 15న 5642 మీటర్ల అత్యంత ఎత్తైన పర్వత శిఖరాన్ని చేరుకున్నాడు. ఎక్కడం ప్రారంభించిన తులసి రెడ్డి ఈనెల 15వ యూరప్ ఖండాల్లోని అత్యంత ఎత్తైన శిఖరాన్ని అధిరోహించాడు. తన లక్ష్యాన్ని చేరుకొనుటకు నాలుగు రోజుల సమయం పట్టిందని, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ ఆగస్టు 15న మౌంట్ పర్వతాన్ని అధిరోహించి జాతీయ పథకాన్ని చేత పట్టుకొని జై భారత్ అని నినాదాలు చేసినట్లు పేర్కొన్నారు. తులసి రెడ్డి గత ఏడాది అక్టోబర్ నెలలో పర్వతాన్ని అధిరోహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పలుకు నూరి తులసి రెడ్డిని కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా ఆగష్టు 23 నినాదం న్యూస్**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ ఏ ఎస్ రావ్ నగర్ లోని భవాని నగర్‌లో రూ.18 లక్షల నిధులతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తుకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏఈ కీర్తి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ దంపతులు

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి శుక్రవారం జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అందులో భాగంగా కుషాయిగూడ ల్యాండ్ మార్క్ కన్వెన్షన్‌లో వెన్నెల, హరీష్ బాబుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను బిజెపి నాయకులు 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. అనంతరం చర్లపల్లి శ్రీకృష్ణ కన్వెన్షన్ లో జరిగిన మయూరి రెడ్డి, శశిధర్ రెడ్డి వివాహ వేడుకలకు కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



మూడు రాజకీయ పార్టీలకు

# ఒకే గ్రామం... ముగ్గురు అధ్యక్షులు...

- హర్షం వ్యక్తం చేస్తున్న చనుపల్లి గ్రామస్తులు

- పార్టీ బలోపేతాలకై సై అంటే సై అంటున్న నాయకులు



**కోదాడ,ఆగస్టు 23 (నినాదం న్యూస్):**

మూడు ప్రధాన పార్టీలు (కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్)కు ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు అనంతగిరి మండల అధ్యక్షులుగా పదవి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అనంతగిరి మండలం చనుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీనివాస్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్త నుండి మండల అధ్యక్షుడు వరకు ఎదిగారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు, పార్టీ నాయకులను కార్యకర్తలను ఏకతాటిపై తీసుకురావడం, అందరితో కలిసి మెలిసి ఉండడం ఆయనకు పార్టీలో మరింత బలాన్ని చేకూర్చింది. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి నమ్మిన బంటుగా పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్తున్నారు. అదే గ్రామానికి చెందిన మరొకరు బీజేపీ మండల అధ్యక్షులు ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గత కొన్ని ఏండ్లుగా బిజెపి పార్టీలో కొనసాగుతున్నారు. హిందూ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన మండల వ్యాప్తంగా విశేషమైన కృషి చేశారు. మండలంలో పార్టీకి అంతగా బలంగా లేని సమయంలో సైతం పార్టీకి అండగా నిలబడ్డాడు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలలో సైతం మండల వ్యాప్తంగా పార్టీ ఓటు బ్యాంకు పెరగడంలో ఆయన చేసిన కృషి అభినందనీయమని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీనియర్ నాయకులను యువతను కలుపుకొని ముందుకు కొనసాగడం ఆయన నైజం. ప్రస్తుతం బిజెపి పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పుంజుకుంటున్న నేపథ్యంలో మండలంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ప్రణాళికలతో ముందుకు కొనసాగుతున్నారు.

అదే గ్రామానికి చెందిన మరొకరు బిఆర్ఎస్ మండల అధ్యక్షులుగా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన నల్లా భూపాల్ రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల కంటే ముందుగా భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరి అనతి కాలంలో తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దృష్టిలో పడ్డారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలో ఉన్న నేపథ్యంలో అధికార పార్టీ కాంగ్రెస్కు ధీటుగా మండలంలో ముందుకు కొనసాగాలని భూపాల్ రెడ్డికి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినట్లుగా ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ ఇచ్చిన ఆదేశాలతో కార్యకర్తలు నాయకుల నుండి వచ్చిన ఉత్సాహంతో భూపాల్ రెడ్డి అనంతగిరి మండల వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు అధికార పార్టీని తనదైన శైలిలో సమస్యలపై విమర్శలు గుప్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇక్కడ మరొక విషయం ఏమిటంటే ముగ్గురు ఒకటే సామాజిక వర్గానికి చెందిన వారు కావటం, దగ్గర బంధువులు కావడం విశేషం. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురికి ప్రధాన పార్టీ మండల అధ్యక్షులుగా పదవులు రావడం పై చనుపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఐడిపిఎల్‌లో భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో

## గణేష్ ఉత్సవాలపై బద్దం మహిపాల్ రెడ్డి సమీక్ష



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవ నిర్వహణపై శుక్రవారం ఉదయం ఐడిపిఎల్‌లో నల్ల జయశంకర్ గౌడ్ హోటల్ జైష్ బాంకెట్ హాల్ ల్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గణేష్ ఉత్సవ సమితి సైబరాబాద్ బాధ్యులు బద్దం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అన్ని డివిజన్ల కార్పొరేషన్ల సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం జరగబోయే గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా జరిగేలా చూడటానికి స్థానిక పరిస్థితులపై చెరువులు, కుంటల వద్ద పారిశుద్ధ నివారణ, గుఛ్ఛపు డెక్క నిర్మూలనకు, చెరువులు లేని చోట నీటి నిల్వ చేసే తటాకము ఏర్పాట్లపై సంబంధిత అధికారుల తో చర్చించడం తదితర విషయాల గురించి చర్చించడానికి ఈ సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డా ఎస్ మల్లారెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, కట్ట కుమార్,దయాకర్, రచ్చ చక్రధర్, సతీష్ రంగంపేట్, సుబ్బారావు,సతీష్, పున్నారెడ్డి, బలరాం, రాజేశ్వర్ రావు, పరుస వేణు, దుర్యోధన్ రావు, సతీష్ సాగర్, గరిగే శేఖర్, జగదీశ్, సంగమేష్ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు

- కేటీఆర్ మాటలు కోడి గుడ్డు మీద ఈకలు పీకడం లాంటివే
- చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీమ్ భరత్



**చేవెళ్ల ఆగస్టు 23(నినాదం న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో, ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని,కాంగ్రెస్ ప్రజా సంక్షేమ పాలన పై, బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ చేస్తున్న విమర్శలు, కోడి గుడ్డు మీద ఈకలు పీకినట్టు ఉన్నాయని, చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్ గట్టి కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండల, కేంద్రంలో, జిల్లా స్థాయి నాయకులతో ఏర్పాటు చేసి పత్రికా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీసం ఉద్యోగులకి ఒకటో తారీఖు జీతం ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పథకాలను చూసి ఓర్వలేక దిగజారుడు ఆరోపణలు చెయ్యడం హాస్యాస్పదం అన్నారు. ఉద్యోగాలకు ఒకటో తారీఖు జీతాల పంపిణీ మొదలు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రైతు రుణమాఫీ లాంటి హామీలను ఒక్కొక్కటిగా చిత్తశుద్ధితో అమలు చేస్తున్న తీరును భీం భరత్ వివరించారు. ఇప్పటికైనా కేటీఆర్, ఇతర బిఆర్ఎస్ నాయకులు ప్రాజా తీర్పుని గౌరవించి మాట్లాడాలని హితవు పలికారు. ఇప్పటికే గత ప్రభుత్వ దొరల పాలకులను ప్రజలు గల్లా పట్టి , గద్దె దింపారని తెలిపారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యానారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు మానయ్య, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బద్రప్ప ,మండల ఉపాధ్యక్షుడు రవి, చేవెళ్ళ రాములు, సాయి, జైపాల్ రెడ్డి, మహేందర్, సత్య నారాయణ, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చెయ్యాలి

బుర్రి శ్రీరాములు



**మునగాల, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్):**

రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా ప్రకటించిన రుణమాఫీ ఇంకా 60 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదని, వెంటనే రైతులందరికీ రుణమాఫీ షరతులు లేకుండా వర్తింపజేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మునగాల డిప్యూటీ తాహశిల్దార్ సత్యనారాయణకు మునగాల మండల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో చేసిన వాగ్దానం రైతులకు రుణమాఫీ ప్రకటించినట్లుగా రైతుకు రుణమాఫీ చెయ్యాలని కొన్ని తప్పిదాల వల్ల రైతులందరికీ రుణమాఫీ కాలేదని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం షరతులను సడలించి పట్టాదారు పాసుపుస్తకం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని,రుణమాఫీ అయిన రైతులకు కొత్త రుణాలు అందించాలని,అట్లాగే వ్యవసాయ పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్న రైతులకు, రైతు భరోసా ఇంతవరకు మంజూరు చేయలేదని, రైతులకు పెట్టుబడులకు సహాయంగా రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య, తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు మండవ వెంకటాద్రి, పిచ్చ య్య, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం నాయకులు గోపిరెడ్డి మల్లారెడ్డి, అనంతు కోటి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల్లో రుణమాఫీ దరఖాస్తులు స్వీకరిస్తాం

- మండల వ్యవసాయ అధికారి ఎల్ పద్మ



**భీమదేవరపల్లి ఆగస్టు23 (నినాదం న్యూస్)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని క్లస్టర్ల వారిగా ఆయా గ్రామపంచాయితీలలో రైతు రుణమాఫీ దరఖాస్తులు వ్యవసాయ విస్తరణ అధికారులు స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎల్.పద్మ శుక్రవారం తెలిపారు. మండలంలోని ములుకనూరు రైతువేదికలో వ్యవసాయ అధికారి మీడియాతో మాట్లాడారు. ధర్మసాగర్ మండలం నుంచి భీమదేవరపల్లి మండలానికి బదిలీవచ్చి ఈనెల 16న బాధ్యతలు తీసుకుని 19న విధుల్లో చేరానని అన్నారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ మూడు రోజుల పాటు వ్యవసాయ విస్తరణాధికారులు గ్రామాల్లో పర్యటించి రుణమాఫీ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. తరువాత ఆరు రైతు వేదికల్లో దరఖాస్తులు తీసుకునేందుకు వ్యవసాయ విస్తరణాధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో రైతులకు మేలు చేసేందుకు కృషిచేస్తామన్నారు. రుణమాఫీ సమస్యపై వచ్చే రైతులు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు అప్పు పాసుపుస్తకం వెంటతెచ్చుకోవాలని సూచించారు.



## శుభకార్యాలలో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నా రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వివిధ శుభకార్యాలలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి హాజరై శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేశారు.



ఉద్యోగాల పేరుతో మోసం చేస్తున్న

## ముఠా అరెస్ట్



**కీసర, ఆగస్టు 23,నినాదం న్యూస్,**

తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసిన కీసర మల్కాజిగిరి ఎస్ఓటి పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. తెలంగాణ ప్రభుత్వ సలహా దారుడు వెం నరేందర్ రెడ్డి పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులు, ఆరుగురు నిందితుల నుండి ఒక లక్ష 97 వెలు రూపాయలు నగదు, 8 మొబైల్స్ ఫోన్స్, డూప్లికేట్ ఆర్డీవో కీసర స్టాంప్స్, ఫేక్ డబుల్ బెడ్రూం అలాట్మెంట్స్ కాపీస్ 98 పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 2022 సంవత్సరంలో నుండి మొదలైన డబుల్ బెడ్స్ రూమ్ మోసం దాదాపుగా 107 మంది నుండి ఒక కోటి 4 లక్షల రూపాయలు వసూలు చేసిన ముఠా సభ్యులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్‌సిఐలో ఉద్యోగాలు ఇప్పిస్తామని 18.5 లక్షల రూపాయలు వసూలు చేశారని, ఇలాంటి మోసాలు చేస్తున్న ముఠా సభ్యులని అరెస్టు చేసే రిమాండ్కు పంపించామని సిపి సుధీర్ బాబు తెలిపారు.

## యాప్రాల్లో యువతి అదృశ్యం

**జవహర్ నగర్, ఆగస్టు 23 నినాదం న్యూస్,**

కాలేజీ నుంచి ఇంటికి వచ్చిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్ఓ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం... యాప్రాల్లో అరవిందన్, భార్య, పిల్లలతో కలిసి నివాసముంటున్నాడు. అరవిందన్ కూతురు(17) మారేడ్ పల్లిలోని ప్రభుత్వ బాలికల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. గురువారం కళాశాలకు వెళ్ళిన యువతి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో తండ్రికి ఫోన్ చేయగా... త్వరగా వస్తాను ఇంటి వద్దనే ఉండమని కూతురికి తెలిపాడు. ఈ క్రమంలో తండ్రి ఇంటికి వచ్చి చూడగా కుమార్తె కనిపించలేదు. దీంతో ఆమె ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు తండ్రి అరవిందన్ శుక్రవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ ఆధ్వర్యంలో

## సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు పార్టీ నేతల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ కుటుంబ సభ్యులు శివహిల్స్, శివాలయనగర్ లో కేక్ కట్ చేసి, పారిశుధ్య కార్మికులను సన్మానించి దుస్తులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సురేష్ రెడ్డి భవిష్యత్తు మరింత ఉన్నతంగా అభివృద్ధి సాధించాలని, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజల సమక్షంలో మరెన్నో జన్మదిన వేడుకలు ఆడంభరంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహ కల్ప నాయకులు రాజు గౌడ్, కార్మిక నాయకులు సంతోష్ గౌడ్, శివాలయనగర్ కమిటీ సభ్యులు సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.





# అమ్మవారి అనుగ్రహం తోడైతేనే దేవాలయ నిర్మాణం సాధ్యం

- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్
- ఘనంగా గాజులరామారం "శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయ"విగ్రహ పునఃప్రతిష్టాపన

**కుత్బుల్లాపూర్, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్)**

అమ్మవారి అనుగ్రహంతోనే దేవాలయ నిర్మాణం సాధ్యం అయ్యిందని ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. శుక్రవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 - గాజుల రామారం డివిజన్ శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయ విగ్రహ పునఃప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలలో ప్రశాంత వాతావరణంలో దేవతలను పూజిస్తే మానసిక ప్రశాంతత చేకూరుతుందని పేర్కొన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. ఆలయ నిర్మాణం అంటేనే అవిశ్రాంత శ్రమ, త్యాగంతో కూడుకున్న పని అన్నారు. ఇంత పెద్ద దేవాలయ నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలంటే కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైనప్పుడే ఇంతటి నిర్మాణం సాధ్యం అని వివరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌కు శాలువాతో సత్కరించి అమ్మవారి ఫోటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుస శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహీం బేగ్, వాహీద్, బొయిని మహేష్, ప్రసాద్, శ్రీశైలం, జునైద్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం, విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, రవి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు

- ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు అశోక్



**కొడంగల్ ఆగస్టు 23 నినాదం న్యూస్**

కొడంగల్ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదని, బిఆర్ఎస్ నాయకులు రైతులను మభ్యపెట్టేందుకే ధర్నా కార్యక్రమాలు చేశారని ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ అన్నారు. వారు ఎన్ని ధర్నాలు చేసిన తెలంగాణ ప్రజలు, రైతులు బిఆర్ఎస్‌ని నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ కృషిచేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. పదేళ్ల పాలనలో రైతులను నిలువు దోపిడీ చేసి, రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడం సరికాదన్నారు. రుణమాఫీ తో రైతులు సంబురాలు చేసుకుంటున్నారనీ అన్నారు. తిరుపతి రెడ్డిపై ఇష్టం వచ్చినట్లు తిడితే చూస్తూ సహించేది లేదని, రేవంత్ రెడ్డిని, తిరుపతి రెడ్డిని తిట్టేవాళ్ళని రోడ్లపైకి తిరగనీయమనీ హెచ్చరించారు.

## ఓటర్ లిస్టులను సమగ్రంగా పరిశీలించాలి

- తాసిల్దార్ రెహమాన్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్టలను సమగ్రంగా పరిశీలించాలని తాసిల్దార్ రెహమాన్, వీఆర్వో నరహ అన్నారు. శుక్రవారం నాడు కత్బుల్లాపూర్ మునిసిపల్ సమావేశ మందిరంలో సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులతో వీఆర్వో నరహ, కుత్బుల్లాపూర్ తాసిల్దార్ రెహమాన్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్ఆర్ 2025లో భాగంగా భూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్ లిస్టలను సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఓటర్ లిస్టు పరిశీలనలో భాగంగా చనిపోయిన వారు, పాత ఇంటి నుండి అద్దెకుండేవారు ఆ ఇల్లు ఖాళీ చేయడం, కొత్త ఓటర్ల నమోదు వంటి పనులను నిష్టగా చేయాలని అధికారులు వివరించారు.

## శుభకార్యాలలో కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలకు హాజరై శుభాకాంక్షలు, శుభాశీస్సులు అందజేశారు. అందులో భాగంగానిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి వాసులు శ్రీనివాస రెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో కొలను హనుమంత రెడ్డి పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి.పోచంపల్లి వాసులు బొంగునూరి రామ్ రెడ్డి సోదరుడి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులని ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు.



# కేన్స్ ఏర్పాటు శుభసూచకం

ఐ.టి., పరిశ్రమల శాఖ, మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్) :**

తెలంగాణలో కేన్ టెక్నాలజీ సంస్థ ఏర్పాటు శుభసూచకమని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకాలాన్ నందు ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్, హైదరాబాద్‌లో తన అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రాన్ని రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏడు రాష్ట్రాలలో 10 పట్టణాలలో కేన్స్ టెక్నాలజీ సంస్థ విస్తరించి ఉందని, ఇప్పుడు తెలంగాణలో ఏర్పాటు చేయడం శుభసూచకమని అన్నారు. 2018లో రూ.కోట్ల పెట్టుబడితో హై-ప్రెసిషన్ ఎలక్ట్రానిక్ అసెంబ్లీ, 3డి ఆప్టికల్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎనేబుల్ అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు, లీడ్-ఫ్రీ, అర్ఓహెచ్ఎస్-కంప్లైంట్ ప్రాసెస్‌లతో సహా తాజా తయారీ సాంకేతికతలను సౌకర్యం కలిగి ఉంటుదని అన్నారు. ఈ ఎలక్ట్రానిక్ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేయడం వలన ఈ ప్రాంతములోని రెండు వేల మంది యువతి యువకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతమని ఇక్కడి యువతకు ఉపాధి అవకాశములో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని యాజమాన్యాన్ని కోరారు. ఇటీవలే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయుటకు పనులు ప్రారంభించిందని, దీనితో 4వ పట్టణంగా ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, త్వరలో హైదరాబాదుకు మరొక తలమానికంగా రీజనల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. స్థానిక శాసన సభ సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్ సొల్యూషన్స్‌లో గ్లోబల్ లీడర్ అయిన కేన్స్ సంస్థను తమ ప్రాంతంలో ఏర్పాటు చేయడం ఇక్కడి వారి అదృష్టమని అన్నారు. ఇలాంటి కాలుష్యం లేని సంస్థలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, కేన్స్ టెక్నాలజీ సంస్థ ఛైర్మన్ సవిత రమేష్, ఎండి రమేష్ కణ్ణన్, సీఈఓ రఘు పాణికర్, రాష్ట్ర మౌలిక, పారిశ్రామిక కల్పన సంస్థ వైస్ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎంపిపి నిరంజన్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఇతర ప్రముఖ ప్రభుత్వ అధికారులు, పరిశ్రమల ప్రముఖులు, ముఖ్య భాగస్వాములు పాల్గొన్నారు.

## బీజేవైఎం నేత నవీన్ కుమార్ వివాహ వేడుకల్లో ఎంపీ ఈటెల



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ గాజులరామారంలోని పగిడి బాల్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన బీజేవైఎం 126 డివిజన్ ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, శ్రీలక్ష్మి ల కళ్యాణ మహోత్సవానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిజెపి కన్వీనర్ జే కే శేఖర్ యాదవ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు ప్రాంతాలలో జరిగిన వివాహ వేడుకలకు ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాజు యాదవ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

- వైద్య శిబిరంలో డాక్టర్ సంఘమిత్ర



**ఆళ్లపల్లి ఆగస్టు 23 నినాదం న్యూస్**

గొత్తికోయ గిరిజన ఆదివాసి ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర సూచించారు. మండల పరిధిలోని రాఘవపురం గొత్తికోయ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి చిన్నపిల్లలకు ప్రత్యేక చికిత్స అందించారు. వైద్య శిబిరంలో జ్వర బాధితులకు, సాధారణ వ్యాధులకు మందులు అందజేశారు. తదనంతరం రాఘవపురం, గొత్తికోయ గుంపు గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘమిత్ర మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గ్రామాలలో నీటి నిల్వల మూలంగా దోమలు చేరి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు తాము నివసించే పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు శ్రీధర్ బాబు, నరేష్, బ్రీడింగ్ చెకవరీ విశ్వనాథం, ఆశ వర్కర్లు రాజకుమారి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

- మహిళల పట్ల జాగ్రత్తగా ఉండండి
- ఆటో డ్రైవర్లు క్రమశిక్షణ కలిగి ఉండండి
- డి.ఎస్.పి రవీంద్రారెడ్డి

**మణుగూరు ఆగస్టు 23( నినాదం న్యూస్) :**



మణుగూరు పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని ఆటో డ్రైవర్లు, టూవీలర్ వాహన దారులు ట్రాఫిక్ అంతరాయం కలిగించి ప్రజలకు అసౌకర్యం కలిగించే వారి పట్ల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లు అవగాహన సమావేశంలో డిఎస్పీ పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్‌లు ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని ప్రతి వాహనదారుడు క్రమశిక్షణతో వాహనాలను నడపాలని ఆయన అన్నారు. టూవీలర్లపై రాష్ డ్రైవింగ్ డై కొట్టే యువకులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే పట్టణంలో పార్కింగ్‌లో పెట్టే ఆటో డ్రైవర్లు క్రమశిక్షణతో మెలగాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేదంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ఆటోలు ఎక్కడ పార్కింగ్ చేసిన వరుస క్రమంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆటోలలో ప్రయాణించే మహిళల పట్ల ఆటో నడిపే డ్రైవర్ల అందరూ క్రమశిక్షణతో మెలగాలని లేదంటే చిక్కుల్లో



పడతారని ఆయన హెచ్చరించారు. ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల సోదర భావంతో ప్రవర్తించాలని వెకిలి చేష్టలు వేధింపులు లాంటివి పాల్పడితే చట్టంలో కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాలు మార్పులు కూడా చేయడం జరిగిందని ఆయన సూచించారు. అలాగే ఆటోలో ప్రయాణించే అసాంఘిక శక్తులు ఎవరైనా ఉంటే ఆటో డ్రైవర్లు విధిగా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారు పేర్లను గోప్యంగా ఉంచుతామని చట్టంతో సహకరిస్తేనే ప్రజలకు రక్షణ కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. సమాజంలో జరిగే దోపిడీలు అక్రమాలు దౌర్జన్యాలు లాంటి చర్యలకు పాడుపడే యువకులపై ఉక్కు పాదం మోపుతామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా యువత పెడదోవ పట్టే ప్రధాన మార్గం మత్తుపదార్థాలైన గంజాయి డ్రగ్స్ లాంటి పదార్థాలు సేవించడం సరఫరా చేయడం లాంటి చర్యలు పాల్పడితే చట్టంలో చాలా కఠినతరమైనటువంటి శిక్షలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మారిన చట్టాలు కనుగుణంగా యువకులలో ముఖ్యంగా ఆటోడ్రైవర్లలో మార్పు రావాల్సి ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ఆయన తెలిపారు. సమాజంలో జరిగే నేరాలు ఘోరాలను ఒక పోలీసే కాదు సమాజంలో ప్రతి ఒక్క పౌరుడికి సామాజిక బాధ్యతగా యూనిఫాం లేని పోలీస్‌గానే వ్యవహరించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మణుగూరు సబ్ డివిజన్లో శాంతిభద్రతలు కాపాడేందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారంగా విలువైన సమాచారాన్ని అందిస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచి అన్ని విధాలుగా సహకరిస్తామని అని పేర్కొన్నారు.

## కారేపల్లి బ్రాంది షాపులపై ఫిర్యాదు

**కారేపల్లి, ఆగస్టు 23 (నినాదం న్యూస్):**



కారేపల్లి లోని నాలుగు బ్రాందీ షాపుల నిర్లక్ష్య వైఖరిపై శుక్రవారం ఆదివాసీ తుడుం దెబ్బ నాయకులు కారేపల్లి క్రాస్ రోడ్ లోని ఎక్సైజ్ కార్యాలయంలో ఎస్సై వసంత లక్ష్మికి ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మకాలు చేపట్టడమే కాక రాత్రి పది గంటల సమయం కంటే గంటన్నర ముందుగానే మూసి వేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆటోలలో వందల సంఖ్యలో మద్యం బాక్సులను ఏర్పాటు చేసుకొని ఊర్లలో బెల్టు షాపులకు తరలిస్తున్నారని వివరించారు. ఈ విషయంపై అనేకమార్లు ఫిర్యాదు చేశామని, అధికారులు ఎందుకు అంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్స్ షాపులు నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇష్టరాజ్యంగా ఇదే తరహాలో వ్యవహరిస్తే మాత్రం ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఫిర్యాదు, వివరాలను తమ పైఅధికారి సీఐకు వివరిస్తామని, వారి ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకుంటామని ఎస్సై వసంతలక్ష్మి అన్నారు.

## సాయి నగర్‌లో మౌలిక వసతులకు కృషి చేస్తా

- ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**చందానగర్ ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్)**



హఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు మాట్లాడుతూ మాకు సాయి నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినదుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంనకు కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని, విధి దీపాలు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్డు ను వేయాలని, అవసరమున్న చోట డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, మంచి నీటి బోరు ఒకటి వేయించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ విడుదలవారీగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, సాయి నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుదేశ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, జనరల్ సెక్రటరీ చంద్రయ్య, జాయింట్ సెక్రటరీ సక్రూ,ట్రెజరర్ నర్సింహ రెడ్డి, అడ్వైజర్లు శ్యామ్, నర్సింలు, ఎక్జిక్యూటివ్ మెంబర్లు కూర్మయ్య, సూర్య, మెంబర్స్ శ్రవణ్ కుమార్, శ్రీను, శంకర్, సాయి కుమార్, నవీన్, రాజు, యేసు, మోజేశ్, జైపాల్,సునీల్, రాములు, క్రాంతి, అభిలాష్, ఆనంద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రుణమాఫీ చేస్తాం

- ప్రతిపక్షాల విమర్శలు సరికావు
- పదవులలో ఉండి పార్టీ మారలేదు
- మా దగ్గర కలెక్షన్ కింగ్‌లు లేరు
- ప్రజలకు సేవ చేయటమే మా విధానం
- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

**సత్తుపల్లి ఆగస్టు 23 (నినాదం న్యూస్)**

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, మాజీలు రైతులపై ప్రేమ చూపిస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మండిపడ్డారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే రైతు రుణమాఫీ చేస్తే ఆనందపడాల్సింది పోయి రోడ్డెక్కి మాజీలు నవ్వుల పాలవుతున్నారని ఎద్దేవా చేశారు. బీ.ఆర్.ఎస్. నాయకుల నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రైతులలో కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చిన మంచి గుర్తింపును చూడలేక అక్కసుతో ప్రభుత్వంపై కావాలని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. లక్ష రూపాయల రుణమాఫీని నాలుగు విడతల్లో కూడా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం మీదని బీ.ఆర్.ఎస్ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీని తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. గత పది సంవత్సరాలుగా తెల్ల రేషన్ కార్డులు ఇవ్వకుండా కుటుంబాల విభజన జరగలేదని, ఇంకా రుణమాఫీ అందని వారిని గుర్తించి పూర్తి స్థాయిలో అధికారుల ద్వారా వివరాలు సేకరించి అర్హులైన ప్రతి కుటుంబానికి రుణమాఫీ అందేలా చూస్తారని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల కాలంలో లక్ష రుణమాఫీని బీ.ఆర్.ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే చేశారని, సత్తుపల్లి మండలంలో బినామీలకు లక్షలకు, లక్షలు మాఫీలు చేయించుకున్న ఘనత మీదనే ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలు మారడం గురించి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడటం హాస్యాస్పదం అని అన్నారు. సిపిఎం నుండి వయా తెలుగుదేశం ద్వారా బి.ఆర్.ఎస్‌లోకి వచ్చి రాజకీయ అవసరాల కోసం పార్టీ ఫిరాయించింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఫిరాయింపుదారులకు జిల్లాకు గురువు మాజీ ఎమ్మెల్యే సండ్ర అని ఎద్దేవా చేశారు. పదవులలో ఉండి పార్టీ మారలేదని హితవుపలికారు. పదవుల కోసం, సంపాదన కోసం పార్టీ మారారని తుమ్మలను విమర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అండతో ఎమ్మెల్యేగా ఎన్నికై తెలుగుదేశం పార్టీని టిఆర్ఎస్‌లో విలీనం చేసి ప్రజలందరికీ వెన్నుపోటు పొడిచారని అన్నారు. మా వద్ద మాజీ ఎమ్మెల్యే దగ్గర ఉన్నటువంటి కలెక్షన్ కింగ్ లేరని, ప్రజల కోసం పనిచేయటమే మాకు తెలిసిన విధానమని తెలిపారు. పది సంవత్సరాల కాలం నుండి సీతారామ ప్రాజెక్టుని అరకోర నిధులతో పూర్తి చేయకుండా ఒక్క రైతుకు కూడా నీరందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి తుమ్మల.నాగేశ్వరరావు చొరవతో నేడు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గానికి కేవలం ఒక వెయ్యి 17 ఇల్లు మాత్రమే మంజూరు చేశారని, వాటికి కూడా సరైన రహదారి, విద్యుత్, నీటి సరఫరా లేవని చివరికి ఇళ్ల పట్టాలు కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు మాట్లాడుతూ కొన్ని శక్తుల అండతో సరైన ప్రత్యర్థి లేక మూడుసార్లు సండ్ర వెంకట వీరయ్య ఎమ్మెల్యేగా గెలిచారని, సరైన ప్రత్యర్థి ఎదురైతే ఎలా ఉంటుందో ఎంత డబ్బు ఖర్చు పెట్టినా ఓడిపోవడం ఖాయమని 2023 ఎన్నికలలో అది నిరూపితం అయిందని అన్నారు. ప్రజాసేవ ముసుగులో ఎవరు ఎంత సంపాదించారో ప్రజలందరికి తెలుసునని, ఒకసారి మన చరిత్ర చూసుకోవాలని అన్నారు. డాక్టర్ మట్టా దయానంద్ పై అవాకులు చవాకులు పేలుతున్నారని ప్రజల కోసం ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యార్థులు చదువుకునే హాస్టల్లు తనిఖీ చేయటం తప్పు కాదని అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలపై పోరాటం చేయడం మట్టా దయానంద్ కే సాధ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, వేంసూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్, వైస్ ఛైర్మన్ వెంకటప్పారెడ్డి, సత్తుపల్లి మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కౌన్సిలర్స్ కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, గాదె చెన్నారావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వినుకొండ కృష్ణ, చిలుకుర్తి జగన్, ఎన్.ఎస్.యు.ఐ. సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొనాలి

## ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి, ఆగస్టు 23 ( నినాదం న్యూస్)** క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మండలం లోని కుర్మపల్లి గ్రామ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఎస్ ఎస్ జి ఎఫ్ ఐ. క్రీడా పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. క్రీడలు దేహదారుఢ్య పెరుగుదలకు దోహదం చేస్తాయన్నారు.ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆయన సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని ఆయన గుర్తుచేశారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్‌ను క్రీడా నిర్వాహ కులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈఓ గురువారావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు పద్మాచారి, కాంగ్రెస్ పార్టీ మం డల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు దొంతం సంజీవరెడ్డి, జిల్లా అధికార పార్టీ ప్రతినిధి ముచ్చర్ల యాద గిరి, మాజీ జెడ్పిటిసి జంగిటి నరసింహ యాదవ్, జిల్లా నాయకు లు ఎరుకల వెంకటయ్య గౌడ్, కాయితి జితేందర్ రెడ్డి, డి శ్రీనివాస్ యాదవ్, పిఎసిఎస్ ఉపాధ్యక్షుడు నల్ల సుధాకర్ రెడ్డి, ఈరటి మల్లేష్ యాదవ్, కట్ట మహేష్ ,సమ్మిడి రవి కిరణ్ రెడ్డి, కాసారపు శ్రీనివాస్, గుణమోని కొండల్ యాదవ్, కొప్పుల అశోక్ గౌడ్, వివిధ పాఠశాలల పిఈటీలు పాల్గొన్నారు.

## యూ జీనియస్ క్విజ్‌లో రాణించిన కోదాడ చిన్నారులు



**కోదాడ,ఆగస్టు 23(నినాదం న్యూస్):** యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వరంగల్‌లో శుక్రవారం నిర్వహించిన యూ జీనియస్ క్విజ్ లో కోదాడ పట్టణానికి చెందిన తేజ విద్యాలయకు చిన్నారులు ఉత్తమ ప్రతిభ చూపారు.యూనియన్ బ్యాంక్ వారు పాఠశాల స్థాయి విద్యార్థులకు జనరల్ నాలెడ్జి అంశం మీద వరంగల్ నందలి అంబేద్కర్ ఆడిటోరియంలో క్విజ్ పోటీ నిర్వహించారు. 320పాఠశాలల నుంచి 640 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. ప్రిలిమినరి పరీక్ష నిర్వహించి అత్యుత్తమ (6) జట్లను ఫైనల్ పోటీలకు ఎంపికచేసారు.తేజ విద్యాలయకు చెందిన నవీన్ కుమార్ (10th), సృజన్ గుప్త (9th) జట్టు ఎంపికై ఫైనల్ పోటీలో తృతీయ స్థానంలో నిలిచారు.వీరికి వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి ట్రోఫీలను, సర్టిఫికెట్ అందించారు.

## మయూరి గ్రీన్ సిటీ నూతన కమిటీ ఎన్నిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ ఏనుమాముల రెడ్డిపాలెం గ్రామ శివారులో వెలిసిన మయూరి బిల్డర్స్ అండ్ డెవలపర్స్ మేనేజ్ మెంట్ ఆధ్వర్యంలో వెలసిన నూతన వెంచర్ కు శుక్రవారం ఫ్లాట్ ఓనర్స్ మయూరి గ్రీన్ సిటీ గా నామకరణం చేశారు. అనంతరం నూతన అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భారత రవీందర్, ఉపాధ్యక్షునిగా పోలం వెంకట్ రెడ్డి, కార్యదర్శిగా ఊర వెంకటేశ్వర రావు, సహాయ కార్యదర్శిగా దూడ రాజు, కోశాధికారిగా ముదతనపల్లి శ్యామ్, ముఖ్య సలహాదారులుగా వెంకట్, దాసు రెడ్డి, సుమన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా స్వామి రావు, కనకారావు, కుమారస్వామి, సంపత్, జగన్ మోహన్ రెడ్డి లను ఎన్నుకున్నారు.

## నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 నినాదం న్యూస్** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మొగుళ్లపల్లి మండలం రంగాపూర్ లో గ్రామస్తులు, దాతల సహకారంతో సుమారు రూ. 5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 50 సీసీ కెమెరాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ఎస్పి గారు శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వీటితో నేరాలను కట్టడిచేయవచ్చని శాంతి భద్రతలు ఎక్కడైతే పటిష్టంగా ఉంటా యో, అక్కడే అభివృద్ధి సాధ్యమని, ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నా రన్నారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి శ్రీకిరణ్ ఖరే పేర్కొన్నారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయో గాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చ న్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలతో నేరాలను అదుపు చేయవచ్చని, నేరస్థులు సీసీ కెమెరాలు ఉన్న ప్రదేశాలలో నేరం చేసేందుకు వెనుకడుగు వేస్తారని తెలిపారు. పటిష్టమైన సీసీ కెమెరాల రక్షణ వ్యవస్థ ఉండడంతో ప్రజల్లో భరోసా ఉంటుందన్నారు. దొంగత నాలు ఇతర నేరాలను రోడ్డు ప్రమా దాలు నిందితులను అరెస్టు చేయ డంలో కెమెరాలు సహాయపడతా యని, ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ తమ గ్రామాల్లో ఉంటే పోలీసు అధికారులకు తెలియజేయాలని ఎస్పి కిరణ్ ఖరే సూచించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ రంగాపూర్ గ్రామస్తులు, దాతలు, రూ.5 లక్షలతో సీసీ కెమెరాలను భద్రత కోసం ఏర్పాటు చేయడం అందరికి ఆదర్శనీయమన్నారు. అన్ని గ్రామాల ప్రజలు ఇలాగే సీసీ టీవీ కెమెరాలను అమర్చుకోవాలని కోరారు. నేరాల నివారణతో పాటు కేసుల గుర్తింపులో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తా యని నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, చిట్యాల సీఐ మల్లేష్ , మొగుళ్ళపల్లి ఎస్సై అశోక్ కుమార్, రంగాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు, సీసీ కెమెరాల దాతలు బల్గురి సంతోష్ రావు, లింగరావు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికై భారీ స్థాయిలో నిధులు మంజూరు

- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు
- మరింత అభివృద్ధి దిశగా అనంతగిరి మండలం : మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ,ఆగస్టు 23(నినాదం న్యూస్):** అనంతగిరి మండల అభివృద్ధికై కాంగ్రెస్ పార్టీ కట్టబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం మండలానికి 2 కోట్ల 16 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి మరోసారి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తమ చిత్తశుద్ధిని చాటుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో ప్రభుత్వ భవనాలకు, నూతన రహదారుల నిర్మాణానికి, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పార్టీ తరపున మండల ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి ,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి ,దేగ కొండయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు ధరావత్ కృష్ణ నాయక్, చిలకమూడి శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు ముతినేని కోటేశ్వరరావు ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగులు మీరా, మీడియా కమ్యూనికేషన్ స్టేట్ కోఆర్డినేటర్ నెల్లూరు వినయ్, యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, దస్తగిరి రామకోటయ్య, ధరావత్ సైదులు, భూక్యా బాబురావు ,హటియా నాయక్, కంటూ వేణు, గింజపల్లి రఘు, ఏటుకూరి రమేష్, మాగి నరేష్, గద్దె రామారావు, వీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ అధ్యక్షునిగా మాగి నరేష్ ప్రతిపాదన...

**కోదాడ,ఆగస్టు 23(నినాదం న్యూస్):** అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా గొండ్రియల గ్రామానికి చెందిన మాగి నరేష్ ను ప్రతిపాదిస్తున్నట్లుగా ఆ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఆయన తెలిపారు. తప్పనిసరిగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని యువత యువకులు కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఆన్లైన్ ఎలక్షన్ నందు నరేష్ కు ఓటు వేసి తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ ఎలక్షన్ సెప్టెంబర్ 14 వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన చెట్టిమళ్ళ ధర్మరాజు వివాహ వేడుకల్లో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శుక్రవారం పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, దొంతినేని వెంకటేశ్వరరావు, సరస్వతి శత్రుఘ్న రాజు, మండల కోశాధికారి గునమోని కొండల్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు తంగెళ్ల శివకృష్ణ, కంబాలపల్లి యాదగిరి, నడింపల్లి శ్రీహరి, చెట్టిమళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు..

## బాబా ఆలయంలో ఘనంగా శ్రావణమాస వేడుకలు



**చింతపల్లి ,ఆగస్టు 23 ( నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబాఆలయంలో శ్రావణ మాసపు వేడుకలను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని శ్రీసరస్వతీ మాత, శ్రీమహాలక్ష్మి దేవి మాత, శ్రీ కాళికాదేవి అమ్మవార్ల సహస్రనామ పారాయణము మహిళా భక్తులు ఎంతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి 1000 కలువ పూలతో ఘనంగా పుష్పా భిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన కార్యక్రమం తో పాటు లక్ష గాజుల పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు కొడకొండ్ల రామశరణ్ శర్మ,శివ కిరణ్ శర్మల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రావణి గౌరీ పూజా కార్యక్రమాన్ని నిర్వహిం చడంతో పాటు గోశాలలో గోమాతల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ్య, ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి వెంకటయ్య ,కోశాధికారి ఊరే కృష్ణయ్య, కమిటీ సభ్యులు కుంభం పుల్లారెడ్డి ,తడకమళ్ళ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**జమ్మికుంట ఆగస్టు 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి గ్రామం నుండి జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బల్మూరి రాజేశ్వరరావు, గాదె వీర గోపాల్ తో పాటు 25 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు హస్తం గూటికి చేరారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజక వర్గ ఇన్చార్జ్ వొడితెల ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వావిలాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుల్లూరి సదానందం, మాదారపు లింగారావు తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు తదితరులు.

## ఎస్ఆర్ హాస్పిటల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

- ఎస్ఆర్ హాస్పిటల్ సేవలు అభినందనీయం.
- డాక్టర్ శ్రీకాంత్ రెడ్డిని ప్రశంసించిన ఎమ్మెల్యే.



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలో హన్మకొండ వరంగల్ కరీంనగర్ హైదరాబాద్ లాంటి నగరాల్లో అందిస్తున్న కార్పొరేట్ వైద్య సేవలకు దీటుగా హుజురాబాద్ ఎస్ ఆర్ హాస్పిటల్లో సేవలు అందించడం సంతోషంగా ఉందని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని ఎస్ ఆర్ హాస్పిటల్ ను సందర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, హుజురాబాద్ పట్టణంలో అతి తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలను అందిస్తూ పేదల దేవుడిగా పేరుపొందిన శ్రీకాంత్ రెడ్డి సేవలు అభినంద నీయ మని ఆయన అన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని హుజురాబాద్ లో అందించడం గొప్ప విశేషమని ఆయన తెలిపారు. హాస్పిటల్ లో పరిశుభ్రత సిబ్బంది పనితీరు చాలా బాగుందని ఆయన ప్రశంసించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సేవలు హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలందరికీ తెలుసునని ప్రభుత్వ హాస్పిటల్లో సర్జన్ గా ఎన్నో కష్టత రమైన ఆపరేషన్ లను అలవోకగా చేసి ఎంతోమందికి పునర్జన్మ ప్రసా దించిన గొప్ప వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి తో కలిసి హాస్పిటల్ మొత్తం పరిశీలించారు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తప్పకుండా మీకు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట టిఆర్ఎస్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ తో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోటలను సాగుచేయాలి

### రైతులు అందరికి రుణమాఫీ చేస్తాం : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





**తుంగతుర్తి,ఆగస్టు 23(నినాదం న్యూస్):** ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్ తోట లను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థికంగా అభి వృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు.ఆయిల్ పామ్ మెఘ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా నాగారం మండల పరిధిలోనీ ఫణిగిరి గ్రామంలో కమటం జయమ్మ నూతనంగా సాగు చేస్తున్నటువంటి ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంను కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని తెలి పారు.ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్స రం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలి పారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం,ఎరువులకి,అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఎరువులు,అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం ఇవ్వబడును.గరిష్టంగా ఒక రైతుకు 12:50 ఎకరాల వరకు డ్రిప్పు రాయితీ వర్తిస్తుందనీ నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను,వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్న ఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.

**అందరికి రుణమాఫీ చేస్తాం..**

రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడవద్దని మండలంలోని వ్యవసాయ అధికారులకు,వ్యవసాయ విస్తరణ అధికారులకు రుణమాఫీ కానీ వారు వివరాలు ఇచ్చినట్లు అయితే వాటిని పరిష్కారం చేస్తామన్నారు.రెండు లక్షలు పైన ఋణం ఉన్న రైతులు బ్యాంకు వారికీ మీరు కట్టాల్సిన ఋణం చెల్లించినట్లు అయితే ప్రభుత్వం చేయాల్సిన రెండు లక్షలు మాఫీ అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి టి.నాగయ్య,ప్రాంతీయ ఉద్యాన అధికారులు ఎం మహేష్,ప్రమిత,మండల వ్యవసాయ అధికారి కృష్ణకాంత్,ఆయిల్ సీడ్స్ ఆఫీసర్ శ్రీకాంత్, ఉద్యాన శాఖ సిబ్బంది నరహరి,నరేష్,పతంజలి ఆయిల్ పామ్ డిజి ఎం బి యాదగిరి,మేనేజర్ హరీష్,ఫీల్డ్ ఆఫీసర్ అశోక్,క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు,భద్రాచలం,కరుణాకర్ రైతులు రవీందర్,అశోక్ రెడ్డి,మల్యాల అశోక్, జలెందర్ రెడ్డి,జగదీష్ రెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫీ : ఏడిఏ. శ్రీలక్ష్మి



**చింతపల్లి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ ఖచ్చితంగా జరుగుతుందని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీలక్ష్మి తెలిపారు.మండలంలోని పిఏసిఎస్. కార్యాలయం, ఎస్బిఐ , లను శుక్రవారం సందర్శించి రైతుల రుణమాఫీ , రుణాల నవీకరణ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2 లక్షల రూపాయల రుణాలు దాటిన ప్రతి రైతుకు రుణమాఫీ జరుగుతుందని చెప్పారు.అందుకు సంబందించిన నిబంధనలు, సూచనలను ప్రభుత్వం త్వరలో వెల్లడించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రుణ మాఫీ పట్ల ఎలాంటి సందేహాలు కలిగిన గాని రైతులు మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.చింతపల్లి రైతువేదిక ను కూడ సందర్శించారు. మండలంలో రైతులకు సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఆమె వెంట మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రావణ కుమారి, పిఏసిఎస్ సీఈవో రాజశేఖర్ రెడ్డి, ఏ ఇ ఓ.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 40వ డివిజన్లోని పలు అభివృద్ధి పనులపై మేయర్ నిర్లక్ష్యం



**వరంగల్ జిల్లా ప్రతినిది,ఆగస్టు 23 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ 40వ డివిజన్ కరీమాబాదులో లో పలు అభివృద్ధి పనులు చేపట్టుటకు శ్రద్ధ చూపని మహానగర పాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, అధికారుల వైఖరికి నిరసనగా ఆగస్టు 30వ తారీఖున మహానగర పాలక సంస్థ కార్యాల యం ముందు ప్రజా ధర్నా నిర్వహిస్తామని, 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. శుక్రవారం ఉర్సు, ప్రతాప్ నగర్ లో జరిగిన సమావేశంలో కార్పొరేటర్ మరు పల్ల రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని అతిపెద్ద నగరమైన వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 40 వ డివిజన్ లో ఇప్పటికీ కొన్ని ప్రాంతలలో మట్టి రోడ్లు ఉన్నాయని, డ్రైనేజీ వ్యవస్థ, సరిగా లేదని కరెంటు స్తంభాలు లేవని, కరెంటు స్తంభాలు ఉన్న విద్యుత్ లైట్లు అమర్చలేదని, నా డ్రైనేజీ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ వారు మార్కింగ్ ఇవ్వని కారణంగా మురుగునీరు స్మశానవా టిక లోకి వస్తుందని కొత్తగా వెలసిన కాలనీలో పైప్ లైన్ లేదని మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 ఫీట్ల రోడ్డు కు టౌన్ ప్లానింగ్ వారు శ్రద్ధ చూపాక ఏర్పాటు చేయకపోవ డం, పారిశుద్ధం లోపం వలన దోమల బాధ్యతో ప్రజలు అనారోగ్యానికి గురి అగుచున్నా రని, ఉర్సు, కుమ్మరి వాడ, హిందూ స్మశాన వాటిక, ఉర్సు కురుమ స్మశాన వాటిక, ఉర్సు చెరువు వద్ద గల హిందూ స్మశాన వాటికలో కనీసం సౌకర్యంలు లేవని సిఎంఎ నిధులతో చేపట్టవలసిన పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలి వేసినాడని స్మార్ట్ సిటీ పనుల కింద చేపట్టవలసిన పనులు జాప్యం జరుగుతుందని, అనేకమార్లు మేయర్, కమిషనర్, సంబంధిత అధికారులకు తెలియపరచిన ఫలితం కానరావడం లేదని ఈనెల 30న ప్రజా ధర్నా చేపట్టడం జరుగుతుందని మరుపల్ల రవి అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, నాయకులు మరుపల్ల గౌతమ్, సాదుల రంజిత్, శెట్టి మోహన్, గజ్జి సాంబయ్య, కళ్యాణపు వెంకటేశ్వర్లు, చీర రమేష్, కొలుపుల చంద్రకళ, ఎండి వహీదా, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పాటించాలి

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, ఆగస్టు 23( నినాదం న్యూస్) :** అభివృద్ధి పనులను నాణ్యత పరిమాణాలు పాటించాలని కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. శు క్రవారంఅల్వాల్ డివిజన్ లో పర్యటించి న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కొత్తచెరువు బతుకమ్మ పాండు వద్ద 22 లక్షలతో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. కొత్తగా షెడ్డు నిర్మాణ పనులను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. కొత్తచెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే రాజీవ్ వీకర్ సెక్షన్ లో చెట్లను ముళ్ళ పొదలను తొలగించిన ప్రాంతాన్ని వీక్షించి అక్కడివారిబాగోగులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు యాదగిరి గౌడ్ ,ప్రేమ్ కుమార్, రాజేందర్ ,రహమత్ ఖాన్, సయ్యద్ ఆరిఫ్ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఫీవర్ సర్వే తప్పనిసరి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్)** ప్రతి శుక్రవారం డ్రై డే సందర్భంగా వనపర్తి మున్సిపాలిటీలోని 32వ వార్డు కేడిఆర్ కాలని, చిన్నమందడి గ్రామం, సొలిపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాలను పరిశీలించారు. పాత ప్లాస్టిక్ సామాన్లు, టైర్లు, సీసాలు తదితర సామాన్లు ఆరుబయట గాని మిద్దె పైన పడేయటం వల్ల వాటిలో వర్షపు నీరు చేరి వారం రోజులు అలాగే ఉండిపోతే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెందుతాయని అందువల్ల ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి నిల్వ ఉన్న నీటిని పారబోయటం, పరిసరాలను శుభ్రం చేసుకోవడం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతి ఇంట్లో ప్రతి శుక్రవారం స్వచ్ఛందంగా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశా వర్కర్లు, ఏ.ఎన్.యం, అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు.

డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అయిన ఇండ్లను సందర్శించి యజమానులతో మాట్లాడారు. చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న స్వచ్ఛమైన నీటిలో డెంగ్యూ కారకమయ్యే దోమలు గుడ్లు పెడతాయి అందువల్ల ఎక్కడ నిలువ నీరు వర్షపు నీరు ఉండకుండా పారవేయాలని కాలని వాసులకు అవగాహన కల్పించారు .జ్వరాలు నమోదు అవుతున్న ప్రాంతాల్లో జ్వరం సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరించి వ్యాధి లక్షణాలు కనుక్కోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. సోలిపూర్ గ్రామంలో సరైన పారిశుధ్యం, డ్రై డే కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడం పై కలెక్టర్ అగ్రహం వ్యక్తం చేశారు. విదుల పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని ఆదేశించారు.

**క్రాప్ బుకింగ్ పకడ్బందీగా నిర్వహించాలి**

పెద్దనందడి మండలం పామిరెడ్డి పల్లి శివారులో లక్ష్మణ్ గౌడ్ వ్యవసాయ పొలానికి వ్యవసాయ విస్తిర్ణాధికారి నిర్వహిస్తున్న క్రాప్ బుకింగ్ కార్యక్రమాన్ని కలెక్టరు పరిశీలించారు. సకాలంలో క్రాప్ బుకింగ్ పకడ్బందీగా జరగాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడి పంట వివరాలు, రుణమాఫీ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలి**

శుక్రవారం పెద్దమందడి మండలంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల, సాలిపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల, ఘనపూర్ మండలంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలించడంతో పాటు విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్య పుస్తకాలు చదివించారు. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యామంలోనే బోధించాలని ఉపాధ్యాయులను సూచించారు. ఘనపూర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో వంటగది, వంట సరుకులు పరిశీలించారు. విద్యార్థులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేసి సరుకు వచ్చిన ప్రతిసారి కమిటీ సభ్యుల సమక్షంలో తీసుకోవాలని, ఎన్ని వచ్చాయి, నాణ్యత పై సభ్యుల సంతకాలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో సమన్వయంతో పనిచేయాలని విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు బోధించి సకాలంలో పోర్షన్ పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు.

**ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**

ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో నమోదు అయిన జ్వరం కేసులు, ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు, సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జ్వరం, వళ్ళు నొప్పులు వంటి లక్షణాలతో వచ్చే ప్రతి ఒక్కరికీ రక్త నమూనాలు తీసుకొని పరీక్షించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఘనపూర్ మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, వైద్య శాఖ నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్ పాండు నాయక్, పెద్దమందడి ఎంపీడీఓ సద్గుణ, కౌన్సలర్లు, ఆశా అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు

## డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి ఘన సన్మానం



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్):** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కేతపల్లి మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డిని శుక్రవారం వనపర్తి నియోజకవర్గం నుంచి సింగిల్ విండో చైర్మన్ లు ఘనంగా సన్మానించారు, నూతన చైర్మన్ ను సన్మానించిన వారిలో రాజనగరం సింగల్ విండో చైర్మన్. రఘు వర్ధన్ రెడ్డి పెబ్బేరు సింగిల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి వనపర్తి సింగిల్ విండో చైర్మన్ సీనియర్ నాయకులు వెంకట్రావు , నాగవరం సింగల్ విండో చైర్మన్ మధుసూదన్ రెడ్డి , పెద్దమందడి సింగల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా పూల బొకేల అందించి సత్కరించారు అలాగే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సింగల్ విండో చైర్మన్లు డైరెక్టర్లు ఘనంగా శాలువులతో పూలమాలలతో సత్కరించారు,

## అనన్య కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే బిగాల ఆర్థిక సహాయం



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** : గత రెండు రోజుల క్రితం కాలువలో పడి మృతి చెందిన రెండేళ్ల చిన్నారి అనన్యకు మాజి ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం అనన్య మృతి చెందిన విషయం తెలుసుకున్న నిజామాబాద్ అర్బన్ మాజీ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్త ఆదేశానుసారం నగర సీనియర్ నాయకుల బృందం బాధిత చిన్నారి అనన్య కుటుంబ సభ్యులైన తల్లి పూజ, తండ్రి మారుతీ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సూదాం రవి చందర్, సత్యప్రకష్, ఎనగందుల మురళి, విక్రమ్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ జగత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతన్నలకు సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు అధికంగా పండాలని తెలంగాణ రైతన్నలకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ పూర్తి చేస్తానన్నా హామీ నేరవెర్చేల కాంగ్రెస్ నాయకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బుద్ది కల్పించాలని ఏడుకొండల స్వామిని వేడుకోవడం జరిగిందన్నారు.

## బీఆర్ఎస్ రైతులపై మొసలీ కన్నీరు కారుస్తుంది

**తెలంగాణ బీజేపీ ఉనికి చాటుకునేందుకే రైతులను రెచ్చగొడుతుంది**

**నవీపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** : కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పాలనను చూసి ఓర్వలేక ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తూ రోడ్లపై కొచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేయడం హాస్యాస్పదమని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నవీపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు నెలల్లోనే 31 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశారన్నారు. అందులో కొందరికి సాంకేతిక లోపల వల్ల, బ్యాంకు అధికారుల తప్పిదాల వల్ల రుణమాఫీ కాలేవన్నారు. రుణమాఫీ కానీ రైతులు మండల వ్యవసాయ అధికారులను కలిసి రైతు వివరాలను అందజేస్తే తప్పకుండా రుణమాఫీ జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్నారు. గత రెండు పర్యాయాలు ఒక్కొక్క రైతుకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని మోసపూరిత హామీలను కుమ్మరించి అధికారం చేపట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి మొదటి ఐదు సంవత్సరాల పాలనలో విడుతల వారీగా నాలుగు విడతలు రైతులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులను బ్యాంక్ అధికారులు వడ్డీ కిందనే జమ కట్టుకున్నారని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వచ్చి కొంతమందికే రుణమాఫీ చేసి చేతులు దులుపుకొని రైతులను నట్టేట ముంచిందని విమర్శించారు. నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ఎంతోమంది రైతుల చావులకు కారణమైన బిజెపి రైతులు వాడే పనిముట్లపై జీఎస్టి వసూలు చేస్తూ ఆదానీ, అంబానీలకు దోచి పెడుతుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వంపై బిజెపి రైతులను రెచ్చగొడుతుంద న్నారు. గురువారం బోధన్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ రైతులె వ్వరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. కాబట్టి రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని అన్నారు. సమావేశంలోఎస్ కే బాబు, షేక్ మూస, నీరడి బుచ్చన్న,బుడ్డ సంజీవ్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, అంజగౌడ్, రవి,రాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వివిధ పార్టీ నాయకులతో ఆర్డీవో సమావేశం



**జమ్మికుంట,ఆగస్టు23( నినాదం న్యూస్):** హుజూరాబాద్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎస్ రమేష్ బాబు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్ల జాబితా సవరణ,బూత్ లెవల్ లో ఓటర్ల నమోదు ప్రక్రియ పై పార్టీ నాయకుల తో అవగాహన సదస్సు నిర్వహించారు...ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సొల్లు బాబు, బిజెపి పార్టీ నుండి నాయకులు తూర్పాటి రాజు, తెలుగుదేశం పార్టీ నుండి కామని రాజేష్ పాల్గొన్నారు.

# వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు





## ఎస్పి రావుల గిరిధర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా షీ టీమ్స్ ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంట్ డిగ్రీ మహిళా కళాశాల నందు విద్యార్థినులకు అవగాహనా సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య పాల్గొన్నారు. మహిళలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ అవగాహనా సదస్సుల ద్వారా బాలికలు అని మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, యాంటీ ర్యాగింగ్, ఆత్మహత్యలు, సైబర్ క్రైమ్స్, T-Safe అప్లికేషన్ బాలికల అక్రమ రవాణా పైన అవగాహనా కల్పిస్తున్నామని అన్నారు. మహిళలకు కొత్తగా పొందుపర్చిన చట్టాల పై అవగాహన కల్పించారు. అదే విధంగా తెలంగాణా రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేకంగా మహిళ భద్రత కోసం ప్రతి సబ్ డివిజన్ పరిధిలో షీటీమ్స్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలోని షీ టీమ్స్ విభాగాలు మహిళలు విద్యార్థులకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయని ఆపద సమయంలో విద్యార్థులకు రక్షణ కల్పించాలనే ప్రధమ ధేయం తో షీ టీమ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఒకవేళ ఎవరైన గుర్తు తెలియని వ్యక్తులు గాని తెలిసిన వ్యక్తులు ఆకతాయి చేష్టలు చేస్తే పోలీస్ వారి దృష్టికి తీకురావాలని తెలిపారు. ఆపద సమయంలో డయల్ 100 , షీ టీమ్ వనపర్తి జిల్లా వారి నెంబరుకు 6303923211 సంప్రదించాలని లేదా వ్యాట్సాప్ మెసేజ్ చేయాలి అని అన్నారు. మీ యొక్క వివరాలను గోప్యంగా ఉంచి మీరు సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. మహిళలు ఒంటరిగా ఆటోలలో బస్సులలో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే షీటీమ్ వారికి లేదా డయల్ 100 ను సంప్రదించాలని తెలపడం జరిగింది. మహిళలు పలు జాగ్రతలు పాటించి ధ్యైర్యంగా ముందుకు సాగి ఎట్టి పరిస్థితిలోను ఎవరికీ కూడా భయపడకుండా ఎవరికి లొంగకుడదని తెలిపారు. ఏ హెచ్ టి యు గురించి వివరించడం జరిగింది. ఒకవేళ సైబర్ హరాస్మెంట్ కు గురైన సమయంలో సైబర్ క్రైమ్ కు లేదా తక్షణమే డయల్ 1930 లేదా డయల్ 100 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ నందు సంప్రదించాలని తెలిపారు. షీ టీమ్స్ ను సంప్రదించడానికి వాట్సప్, ఇంస్టాగ్రామ్, ఫేస్బుక్ క్యూఆర్ కోడ్ లను ఉపయోగించుకుని సేవలను తీసుకోవాలని తెలియచేయడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులచె షిటీమ్ భరోసా సెంటర్ పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో డిగ్రీ మహిళా కళాశాల 200 విద్యార్థినీలు పాల్గొనడం జరిగింది. ఈ అవగాహన సదస్సులలో టౌన్ ఎస్సైలు జయన్న రామరాజు, షీ టీమ్ సిబ్బంది, వనపర్తి జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఒకటి రెండు, రూప, భరోసా సెంటర్, సైబర్ కానిస్టేబుల్ రవీంద్రబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్‌గా

# విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక





**వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్)** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి చైర్మన్ గా వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గం లోని పాన్గల్ మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, 2020 సంవత్సరంలో జరిగిన ప్రాథమిక సహకార సంఘం ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 67 సొసైటీలకు జరిగిన ఎన్నికల్లో అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 67 మంది సొసైటీలకు అధ్యక్షులుగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మద్దతుదారులు గెలుపొందారు, అప్పట్లో డిసిసిబి చైర్మన్గా నిజాం భాషను ఎన్నుకున్న నేపథ్యంలో ఇటీవల గత కొన్ని నెలల క్రితం మాజీ డిసిసిబి చైర్మన్ నిజం పాషా అనారోగ్యంతో బాధపడుతూ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఈ ఎన్నికలు అనివార్యమయ్యాయి, గత నాలుగు నెలల నుంచి డిసిసిబి చైర్మన్ పదవి కోసం ఎంతోమంది ఆశావాహులు పోటీపడుతున్న నేపథ్యంలో శుక్రవారం జరిగిన ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి, మొత్తం 15 మంది జిల్లాల్లో డైరెక్టర్లు అప్పట్లో టిఆర్ఎస్ పార్టీ నుంచి జిల్లాలో గెలుపొందినప్పటికీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో రాజకీయ పరిణామాల నేపథ్యంలో గెలుపొందిన మెజార్టీ డైరెక్టర్లు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైపు డైరెక్టర్లు మొగు చూపుతూ ఆ పార్టీలో చేరారు, ఈ ఎన్నికల కోసం జిల్లా కోపరేటివ్ సొసైటీ అధికారులు ఎన్నికలు నిర్వహించడానికి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ కేవలం ఒక్కరు మాత్రమే.నామినేషన్ వేయడం వల్ల ఎన్నిక ఏకగ్రీవంగా అయింది, గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉన్న మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరి చైర్మన్ పదవి దక్కించుకున్నారు, ప్రస్తుతం డిసిసిబి చైర్మన్ పదవి కాలం మరో ఆరు నెలలు మాత్రమే ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఈ స్థానాన్ని దక్కించుకున్నది, మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా అందులో 11 మంది డైరెక్టర్లు ఈ ఎన్నికలకు హాజరయ్యారు, రాజకీయాలలో సుదీర్ఘకాలం మంగలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శాసనసభ్యునిగా పోటీ చేసి ఓడిపోయారు, ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వచ్చిన సమయంలో టిఆర్ఎస్ పార్టీలో ఆయన డిసిసిబి జిల్లా డైరెక్టర్ గా కొనసాగుతున్న ఆయన జిల్లా డిసిసిబి చైర్మన్ మళ్లీ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందడం విశేషం, ఆయన గెలుపు పట్ల ఆయన నియామకం పట్ల సహకరించిన పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని శాసనసభ్యులు వేనం శ్రీనివాసరెడ్డి, వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు, జి, మధుసూదన్ రెడ్డి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్దిన్ రెడ్డి, శ్రీహరి, పరిణికా రెడ్డి, కూచుకుల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణ, తో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,

**రైతు సమస్యలను పరిష్కరిస్తా : డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ రైతులకు చేదోడు వాదోడుగా అందుబాటులో ఉంటూ వాళ్ళ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని నూతనంగా ఎన్నికైన ఉమ్మడి జిల్లా కోపరేటివ్ సొసైటీ డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి హామీ ఇచ్చారు, శుక్రవారం డిసిసిబి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం రైతుల కోసం శ్రమిస్తూ రైతు సంక్షేమమే తమ ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులు నిరంతరం రైతుల సమస్యల కోసం పనిచేస్తున్నారని ఇందులో భాగంగానే రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు భరోసా పథకం కింద ఎకరాకు 7500 రైతు బీమా, పండించిన పంటకు గిట్టుబాటు ధర, వరి పంటపై బోనసు వంటి అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇందుకోసం తనపై నమ్మకం పెట్టుకొని బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలకు పార్టీ శ్రేణులకు తాను ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా అన్నారు, ఏకగ్రీవంగా తన ఎన్నికకు సహకరించిన జిల్లాలోని ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,

అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి

## కాంగ్రెస్ రైతులను మోసం చేసింది

- బిఆర్ఎస్ బీజేపీలో విలీనం ఎప్పటికి సాధ్యం కాదు?
- నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** : కాంగ్రెస్ పార్టీ అమలు కు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను,??మహిళలను మోసం చేసిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. రాష్ట్రంలో కేవలం ??30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి రూ.2? లక్షలు రైతులు ముందు చెల్లించాక ప్రభుత్వం ఇచ్చే రుణమాఫీ ఏమిటని ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రుణమాఫీ చేసిన తీరు అభినందనీయం కాని ప్రస్తుతం ప్రజల్లో ప్రభుత్వ తీరుపై రోజురోజుకీ అసహనం పెరుగుతుందన్నారు. కేసీఆర్ లాగే రేవంత్ కూడా అబద్ధాలు చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని, షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి తలపెట్టిన రేపటి రైతు దీక్షను విజయవంతం చేయాలని పార్టి శ్రేణులకు పిలుపునిచ్చారు. బిఅర్ ఎస్ బీజేపీలో విలీనం అవటం ఎప్పటికి సాధ్యం కాదని అన్నారు. భారతీయ జనతాపార్టి సిద్ధాంతాలకు?? విలువలకు కట్టుబడిన వారికి రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని ఎంపి అరవింద్ అన్నారు. పార్టీ అదేశాల ప్రకారం పార్టీ అభ్యర్థులను ఎన్నికలలో గెలిపించే సత్తా ఉన్నవారికి నాయకత్వం భాధ్యతలను అప్పగించాలన్నారు.

పేకాట అఫిషియల్ ఓ లెక్క...

## సామాన్యులకు మరో లెక్క!

- బాధ్యుల వివరాలను వెల్లడికి పోలీసు శాఖ వెనుకంజ
- చర్యలకు అధికారుల వెనుకడుగు

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 23 (నినాదం న్యూస్)** : నిజామాబాద్ నగరంలోని 4వ టౌన్ పరిధిలోని ఈ నెల 11న పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. అందులో దొరికిన వారిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఆనాడు వారిపై ఎఫ్ఐఆర్ చేసిన పోలీసులు వివరాలను గోప్యంగా ఉంచారు. వారిపై కేసు నమోదు చేసి సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు. ఇద్దరు ఎక్సైజ్ కానిస్టేబుళ్లు పరారీ కాగా ఒక హెడ్ కానిస్టేబుల్ మాత్రం పట్టుబడ్డారు. ఆర్మూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న సదరు హెడ్ కానిస్టేబుల్ నిజామాబాద్ ఎన్ ఫోర్స్ మెంట్ లో ఉన్నప్పుడు కూడా పేకాటలో పట్టుబడి సస్పెండ్ కు గురయ్యారు. కానీ తీరు మార్చుకోకుండా మరోసారి పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. అదేవిధంగా నిజామాబాద్ ట్రాఫిక్ లో పని చేస్తున్న మరో హెడ్ కానిస్టేబుల్ కూడా పట్టుబడ్డాడు. ఆ రోజు పేకాట రాయుళ్ళో వారి పేరును వెల్లడించలేదు. అయితే పోలీసు శాఖ కూడా సొంత శాఖ కావడంతోనే ట్రాఫిక్ కానిస్టేబుల్ పేరును వెల్లడించలేదని,పది రోజులు గడిచినా చర్యలు తీసుకోలేదనే చర్చ జరుగుతుంది.అదే విధంగా ఆలూర్ తహసీల్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్ పెక్టర్ గా పని చేస్తున్న అధికారి కూడా పట్టుబడ్డారు. పేకాట ఆడుతూ ముగ్గురు ప్రభుత్వ శాఖ అధికారులు పట్టుబడిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారులెవ్వరు స్పందించలేదు. ఇటీవల నాల్గవ టౌన్ పోలీస్ స్టేషన్ లోని సంబంధిత రెవెన్యూ, ట్రాఫిక్, ఎక్సైజ్ శాఖల అధికారులకు ఎఫ్ఐఆర్ కాపీలను పంపినట్లు తెలిసింది. కానీ ఇప్పటి వరకు అధికారులెవ్వరు దానిని నిర్ధారించలేదు. ఒకసారి ఎఫ్ఐఆర్ అయితే ఆ కేసు తీవ్రతను బట్టి చర్యలు తీసుకుంటారని ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడుతూ పట్టుబడి సంబంధిత శాఖల పరువును గంగలో కలిపిన వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఆరోపణలు వస్తున్నాయి.

# బహిరంగ చర్చకు సిద్ధమా?..

## రసమయికి కాంగ్రెస్ నేతల సవాలు



**కరీంనగర్, ఆగస్టు 23(నినాదం న్యూస్ )** మానకొండూర్ శాసనసభ్యునిపై చేసిన ఆరోపణలను నిరూపించేందుకు బహిరంగ చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు సవాలు విసిరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, పార్టీ ముఖ్య నాయకులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిపై చేసిన ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి మాట్లాడుతూ రసమయి అనుచిత వ్యాఖ్యలు ఆక్షేపణీయమ న్నారు. కవ్వంపల్లిపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి అల్గునూరు చౌరస్తాలో బహిరంగ చర్చకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. తెల్ల రేషన్ కార్డులు, రుణమాఫీలపై ఆరోపణలను నిరూపిస్తే దేనికైనా సిద్ధమేనన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు కోసం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తోందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టకాలంలో కూడా రుణమాఫీ అమలు చేయగలిగిందన్నారు.

ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి మానకొండూర్,శంకరపట్నం, గన్నేరువరం, ఇల్లంతకుంట మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్రచారి, బస్వయ్యగౌడ్ శంకరపట్నం, ముస్కు ఉపేందర్ రెడ్డి గన్నేరువరం, బి.రాఘవరెడ్డి ఇల్లంతకుంట, మానకొండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతిరెడ్డి, బుధారపు శ్రీనివాస్, పోలు రాము, కొండల్ రావు, ఆసిక్ పాషా, చింతల లక్ష్మారెడ్డి, బండారు రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గవ్వ రాజేందర్ రెడ్డి, చెన్నబోయిన రవి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య,వంగల కిషన్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గుంటి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం

- సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్
- పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటుందని ఇది పేద ప్రజల పాలిట ఒక వరం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని ఆపదలో ఉన్న వారికి అండగా మేము ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఏ వర్గానికి కూడా అన్యాయం జరగకుండా అన్ని వర్గాలను సమానంగా చూస్తూ అందరికీ న్యాయం చేయాలని చూసేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన తెలిపారు. శుక్రవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ప్రణవ్ అన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని పేద ప్రజల సంక్షేమం కోసమే హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ముఖ్యంగా డయాలసిస్ పేషెంట్లకు ఇక్కడ మెరుగైన చికిత్సలు డాక్టర్లు అందిస్తున్నారని ఆయన తెలిపారు. కష్టాల్లో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మీకు సహాయ సహకారాలు అందుతాయని ఆపద సమయంలో అధైర్య పడకుండా అర్ధరాత్రి అయినా సరే నన్ను కలిస్తే నేను స్పందిస్తానని సమస్య ఏది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడు కుంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్ నాయకులు నల్ల కొండల్ రెడ్డి ఈదునూరి పైడి కుమార్ కంకణాల జగన్ రెడ్డి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపల్లిలో ఉచిత వైద్య శిబిరం...




**జమ్మికుంట ఆగస్టు 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో గల రామన్నపల్లిలో శుక్రవారం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 56 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అరుగురు జ్వర పీడీతులను గుర్తించి, అక్కడే వారికీ మలేరియా కిట్స్ ద్వారా మలేరియా పరీక్షలు నిర్వహించారు. మిగతా పరీక్షల కొరకు ల్యాబ్ కి పంపించారు. బిపి షుగర్ పరీక్షలు చేసి అవసరం ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగహన కల్పించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వావిలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించి, నీటీ నిల్వలలో ఉన్న లార్వా లను గుర్తించి, వాటిని పారబోశారు. ఈ కార్యక్రమ%శీ%లో డాక్టర్ విజయ్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్లు అరుణ, సదానందం, కౌన్సిలర్ మేడిపల్లి రవీందర్ ఏ ఎన్ ఎం లు కవిత, రమా ఆశాలు వనిత, గీత, మణెమ్మ, రమ వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ స్కూల్స్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 23(నినాదం న్యూస్):** శ్రీకృష్ణుడు ధర్మానికి న్యాయానికి ప్రతీక అని తల్లి ప్రేమకు గొప్ప నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ పాఠశాలలో, అల్ఫోర్స్ టైటిటాట్స్ పాఠశాలలో భగత్నగర్లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో లో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరిం చుకొని ముందస్తుగా నిర్వహించిన టువంటి గోకుల్ ఉత్సవ్ వేడుకలకు ముఖ్య అతిధిగా హజరై వారు మాట్లా డారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణాలలో ఏర్పాటుచేసినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి వేదమంత్రాల మధ్య సాంప్రదాయంగా పూజాకైం కర్యాలను నిర్వహించి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెదలాలని, పలు పూజా కార్యక్రమాలను విధిగా చేపట్టి భగవంతునికి అనుసంధానం కావాలని ఆయుష పెంపొందించుకో వాలని వారు చెప్పారు. ప్రతి ఒక్కరు పరమాత్ముడైన శ్రీకృష్ణుని భోధనలను శ్రీకృష్ణుడు, అర్జునుల మధ్య జరిగిన సంభాషణ తెలుపబడిన భగవద్గీతను ప్రతి ఒక్కరు పఠించాలని వారు చెప్పారు.శ్రీకృష్ణుడు ఉద్భవించినటు వంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో అట్టహాసంగా వేడుకకగా కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించడం జరు గుతుందని తెలుపుతూ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తిశ్రద్దలతో కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని చెప్పారు. శ్రీకృష్ణుడి జన్మస్థలమైన మధురలో స్వామి వారికి ప్రీతి పాత్రమైన బృందావనంలో ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల మధ్య వివిధ రకాల పుష్పాలతో, పంచామృతాలతో, పండ్లతో, సుగంధద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా గొప్పగా నిర్వహిస్తారని వారు చెప్పారు.విద్యార్థుల్లో భక్తిభావాలను పెంపొందించడానికై చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియజేయానికై పాఠశాలలో నేడు ముం దస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన పలు నైవేద్యాలను సమర్పించారు. సుమారు 350 మంది విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి ఉట్టి కార్యక్రమం కార్యక్రమానికి వన్నె తేవడమే కాకుండా ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తొలి బీసీ కమిషన్ చైర్మన్ రాములు జన్మదిన వేడుకలు

### హాజరైన ప్రముఖ సినీ దర్శకులు నరసింగరావు



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్):** సామాజిక తత్వవేత్త,సాహితీవేత్త, తెలంగాణ బి.సి.కమీషన్ తొలి చైర్మన్ బి.ఎస్.రాములు 75 వ జన్మదిన వేడుకలు శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి.ప్రముఖ సినిమా దర్శకులు బి.నరసింగారవు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ సమావేశాలకు వాఖ్యాతలు గా కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కర్రె సదాశివ్, జాజుల గౌరి వ్యవహరించారు.సాహితవేత్తలు కాలువ మల్లయ్య, అన్నవరం దేవేందర్,కోయి కోటేశ్వర రావు, యాకూబ్(హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు), పాశం యాదగిరి(ప్రముఖ జర్నలిస్ట్), బైస దేవదాస్(నేటి నిజం పత్రిక సంపాదకులు), సామాజిక న్యాయ జే. ఏ.సి. చైర్మన్ ప్రో.ప్రభంజన్ యాదవ్,ద్యాపనపల్లి సత్యనారాయణ, ఆవునూరి సమ్మయ్య,సంకేపల్లి నాగేంద్రశర్మ,సబ్బని లక్ష్మీనారాయణ,వాసరవేని పరుశురాంలతోపాటు పలువురు సాహితీవేత్తలు హాజరయ్యారు.ఉదయం పూట జరిగిన ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ మొయిలి శ్రీనివాసులు రాసిన "బి.ఎస్.రాములు జీవితరేఖలు" అన్న పుస్తకాన్ని బి.నరసింగరావు ఆవిష్కరించారు. బి.ఎస్.రాములు, ఆయన సహచరి విమలను సాహితీవేత్తలు,అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.జాజుల గౌరి కథల సంపుటిని పాశం యాదగిరి ఆవిష్కరించారు.మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత "బి.ఎస్.రాములుసాహిత్యం" పై అనేకమంది వక్తలు ప్రసంగించారు.అనంతరం అనేక పుస్తకాలను ఆవిష్కరించారు.బహుజన బుక్ ట్రస్ట్ బ్యాగ్ లో బి.ఎస్.రాములు రాసిన సాహిత్య పుస్తకాలను హాజరైన ప్రతి ఒక్కరికి అందచేశారు.

## మాకు న్యాయం చేయండి.. పెద్దంపల్లి రైతుల ఆవేదన

- పాసుబుక్కుల కోసం ఏండ్లుగా అన్నదాతల ఎదురు చూపులు
- 33 ఏండ్లుగా భూములను సాగు చేసుకుంటున్నమని వెల్లడి



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్):** తాము 33 ఏండ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు ఆన్ లైన్ పాస్ బుక్ ల కోసం జమ్మికుంట మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామ రైతులు ఎదురుచూస్తున్నారు. గ్రామ శివారులోని సర్వే నంబర్. 1405 లోని 118 ఎకరాల భూమిని అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నెదురుమల్లి జనార్ధన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు 20 గుంటల చొప్పున పంపిణీ చేశారు. డిసెంబర్ 9, 1991 న లబ్ధిదారులకు లావోని పట్టాలను ప్రభుత్వ అధికారులు అందజేశారు. నాటి నుంచి నేటి వరకు అంటే 33 ఏండ్లుగా రైతులు మోకాపై ఉండి సాగు చేసుకుంటు న్నారు. ఈ భూములలో పంటల సాగు కు ప్రాథమిక వ్యవసా య సహకార సంఘం జమ్మికుంట నుంచి ఎరువులను అందజేశారు. అప్పట్లో రుణాలు సైతం అన్నదాతకు ఇచ్చారు. అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి ఐదేళ్ల ముందు నుంచి మాత్రం రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. ధరణికి సంబంధిం చిన నూతన పాస్ బుక్కులు తమకు ఇవ్వాలని రైతులు గత ప్రభుత్వ హయాంలో కోరారు. ఈ విషయమై అప్పటి బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరికీ వినతి పత్రాలు సమర్పించారు. అయినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చం దంగా పరిస్థితుల్లో ఎలాంటి మార్పు లు జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మార్పు జరిగిన నేపథ్యంలో ప్రస్తుత సర్కారు రైతులకు న్యాయం చేయా లని, తమకు పాస్ బుక్కులు అందజే యడంతో పాటు రుణాలకు అనుమతి ఇచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో ఈవిషయమై ఎన్నోమార్లు స్థానిక ప్రజాప్రతినిధులకు తెలిపినప్పటికీ కనీసంగా పట్టించుకున్న దాఖలాలు లేవని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంపై తమకు నమ్మకం ఉందని, న్యాయం చేసే దిశగా పనులు జరుగుతాయని ఆశిస్తున్నట్టు రైతులు వెల్లడించారు.

## నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన ప్రణవ్

- పలు వివాహ వేడుకల్లో యువ నేత
- జమ్మికుంట డికె. మార్ట్‌లో నిర్వహించిన లక్కీడ్రాలో పాల్గొన్న ప్రణవ్.





**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు.నియోజకవర్గ పరిధి లో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ప్రణవ్ హాజరైన ప్రతిచోట అభిమానులు మహిళలు యువకులు చిన్నారులు ప్రణవ్‌తో సెల్ఫీ దిగడా నికి ఉత్సాహం చూపెట్టారు.అనంతరం జమ్మికుంట పట్టణం లోని డి.కె. మార్ట్‌లో నిర్వహించిన లక్కీడ్రాలో పాల్గొన్నారు. లక్కీడ్రాలో గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రణవ్ మాట్లాడుతూ డీకే మార్ట్ యజమాన్యం తమ కస్టమర్ల కోసం సంతోషం కోసం ఏర్పాటు చేసిన లక్కీడ్రాలో గెలుపొం దిన విజేతలకు రెండు డ్రెస్సింగ్ టేబుల్ అందించడం శుభ సూచకమన్నారు.డీకే స్మార్ట్ యజమాన్యం నాణ్యమైన సరుకు లను ప్రజలకు అందించాలని ఇలాంటి మా త్రమే కార్యక్ర మాలు ప్రజల కోసం చేయడం గొప్ప విషయం అని ప్రజలను ఇలాగే ప్రోత్సహిస్తూ వారికి నాణ్యమైన తలుపులను కూడా అందించాలని ఆయన ఈ సందర్భంగా డీకే మార్ట్ యాజమా న్యానికి డ్రాలో గెలుపొందిన విజేతలకు ప్రణవ్ చేతుల మీదు గా బహుమతులను ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయ కులు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడపు సారంగపాణి మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి ఎక్కటి సంజీవరెడ్డి పాతకాల అనిల్ డీకే మార్ట్ యజమాని కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫో ర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పండుగల సంస్కృతిని ప్రతిబింబిస్తూ, కృష్ణాష్టమి ముందస్తు వేడుకను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. చిన్న పిల్లందరూ బాల కృష్ణుడు, గోపికల వేష ధారణతో తమ ముద్దు ముద్దు మాటలతో చూపరులను ఆకర్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు. శ్రీకృష్ణుని దశావతారాల ప్రదర్శన కన్నులకు కట్టినట్లు చూపించారు. రాధాకృష్ణులుగా చిన్నారులు సందడి చేశారు. భగవద్గీతా పఠనం చేయించారు. పండుగ సంప్రదాయంలో భాగంగా కోలాటం ఆడి ఉత్సాహ భరితంగా ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో అప్పుడు ఆ ధర్మాన్ని పునరుద్ధరించటానికి నన్ను నేను సృష్టించుకుంటానని శ్రీకృష్ణుడు అర్జునిడికి తెలిపాడని అన్నారు. భారతయుద్ధంలో పాండవుల పక్షాన ఉండి ధర్మాన్ని గెలిపించి అధర్మంగావ్యవహరించిన కౌరవుల ఓటమికి కీలకపాత్ర వహించాడని తెలిపారు. భూలోకంలో ధర్మం గతి తప్పినప్పుడు శ్రీకృష్ణ పరమాత్ముడు అవతరించాడని పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేత్ర దాత తాటికంటి భూమయ్య కళ్ళు సజీవం

- నేత్రదానం చేయండి మరొకరికి చూపును ప్రసాదించండి: సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి



**జమ్మికుంట, ఆగస్టు 23 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలో ఇటీవల మృతి చెందిన తాటికంటి భూమయ్య తన కళ్ళను దానం చేయడంతో మరొకరికి చూపును ఇచ్చారని వారు భౌతికంగా లేనప్పటికీ వారి కండ్లు మాత్రం మరొకరికి చూపును అందిస్తున్నాయని సదాశాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి తెలిపారు. శుక్రవారం తాటి కంటి భూమయ్య సంస్మరణ సభను మోత్కులగూడెం లోని వారి నివాసంలో, సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.ఈనెల 13న భూమయ్య ఆకస్మిక మరణం చెందగా సమాజ హితం కోసం భూమయ్య నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేయడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన వారి సంస్మరణ సభలో సదాశయ ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి.నరహరి., ప్రతినిధులు గర్రెపల్లి వెంకటేశ్వర్లు చిటికేసి శివానందయ్య పాల్గొని వారి బంధుమిత్రులకు నేత్ర అవయవ శరీర దానంపై అవగాహన కల్పించినారు. నేత్రదానం వల్ల ఇద్దరి అందుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని అవయవ దానం వల్ల ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షు పోయవచ్చని శరీర దానంతో వైద్య విద్యకు సహాయపడవచ్చునని తెలియజేసినారు. వారి కుమారుడు తాటికంటి అశోక్ మరియు వారి కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ వారి అభినందన పత్రము అందజేసి. వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు అభినందనలు తెలియజేసినారు.

## పారమిత స్కూల్‌లో ఫైర్ సేఫ్టీ అవగాహన



**కరీంనగర్, ఆగస్టు 23(నినాదం న్యూస్):** స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో కరీంనగర్ జిల్లా అగ్నిమాపక అధికారి ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ యం.గుండయ్య కరీంనగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది టి.లక్ష్మారెడ్డి డి.ఒ.పి, జి.అనిల్ కుమార్, సిహెచ్.కిషోర్, కె.ప్రసాద్, సిహెచ్.శ్రీనివాస్, వి.గంగేష్ ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు బాధితులను రక్షించే తీరును గూర్చి వివరించారు. ఈ అవగాహనా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ శుక్రవారం నిర్వహిస్తామని ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ గుండయ్య తెలిపారు.ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించిన అగ్నిమాపక శాఖ సిబ్బంది ని పాఠశాల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అనూకర్ రావు, వియుయం ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు పిఇటి లు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులు మరింత మెరుగ్గా చేయాలి

- పారిశుద్ధ్య పనులపై ఎస్సైలు, జవానులకు సలహాలు, సూచనలు
- పారిశుద్ధ్య అధికారులు, సిబ్బందితో కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ సమీక్షా సమావేశం




**కరీంనగర్, ఆగస్టు 23(నినాదం న్యూస్):** నగరంలో పారిశుద్యం పనులను మరింత మెరుగ్గా చేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం రోజు పారిశుధ్య నిర్వహాణ పై కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. పారిశుధ్య అధికారులు, ఎస్సైలుసలహాలు, జవానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర పారిశుధ్య నిర్వహాణ, సెగ్రిగేషన్, డీఆర్ సీసీ నిర్వహాణ, ప్లాస్టిక్ నివారణ, ట్రేడ్ లైసెన్స్ తదితర అంశాలపై ఎస్సైలు, జవానులతో సూదూర్ఘంగా చర్చించారు. పారిశుధ్య నిర్వహాణ పై పలు సలహాలు సూచనలు చేస్తూ, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ ఐఏఎస్ మాట్లాడుతూ,కరీంనగర్ నగరంలో కార్మికులు చేస్తున్న పారిశుధ్య పనులతో చాలా పరిశుభ్రంగా ఉందని దాన్ని మరింత మెరుగు పరచాలని ఆదేశించారు. కార్మీకులతో పాటు ఎస్సైలు, జవానులు ఉదయం 5 గంటలకే ఫీల్డ్ పై ఉండాలని ఆదేశించారు. ముందుగా డివిజన్ వారిగా ఎలాంటి సమస్యలు ఉన్నాయో రోజు రోజు గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. పెద్ద సమస్యలు ఉన్నట్లయితే పై అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. ప్రజల నుండి వచ్చే పారిశుధ్య ఫిర్యాదుల పట్ల ముందుగా స్పందించి ఆ సమస్యను తక్షనమే పరిష్కారం చేయాలని ఆదేశించారు. అదనపు కమీషనర్, అసిస్టెంట్ కమీషనర్ లు కూడ ప్రతి రోజు సానిటేషన్ పనులను పర్యవేక్షణ చేయాలన్నారు. ట్రైడ్ లైసెన్స్ పన్నులు కూడ కట్టె విధంగా సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. నగరంలో ప్లాస్టిక్ వాడకాన్ని కూడ తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నివారణ చర్యల్లో బాగంగా ప్రజలకు ప్లాస్టిక్ పై అవగాహన చేస్తూ, ప్లాస్టిక్ కవర్ల నివారణ కు షాపులు తనిఖీ చేయాలని ఆదేశించారు. నగరంలో పూర్తిగా చెడిపోయిన డంబర్లను మార్చేందుకు తగిన చర్యలు తీస్కోవాలని కొత్త డంబర్లకు టెండర్లు పిలవాలని అదికారులను ఆదేశించారు. నగరంలో డంబర్ బిన్ పాయిట్ల వద్ద కూడ తగిన పరిశుభ్రతను పాటించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కమీషనర్ సువార్త, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఎస్సైలు జవానులు పాల్గొన్నారు.

# అవని



# వామ్మో.. మీరూ
# మౌత్ వాష్ వాడుతున్నారా?



చాలా మందికి రోజూ మౌత్‌వాష్ వాడటం అలవాటు. దంత ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, నోటి దుర్వాసనను నివారించడానికి మౌత్ వాష్‌లను ఉపయోగిస్తుంటారు. కొందరిలో కాలేయ సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యల వల్ల నోటి దుర్వాసన వస్తుంది.అయితే మీకే తెలియకుండా ఈ తాత్కాలిక సమస్యల నుండి తప్పించుకోవాలని ప్రయత్నించి అతి పెద్ద ప్రమాదంలో ఇరుక్కుంటు న్నారు.అందేంటంటే.. అమెరికన్ డెంటల్ అసోసియేషన్ శాస్త్రవేత్తలు ఇటీవల జరిపిన అధ్యాయనంలో షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. మౌత్ వాష్ వాడటం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని అమెరికా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మౌత్ వాష్‌లోని జింక్ గ్లూకోనేట్, ట్రైక్లోసన్, థైమోల్, సెటిల్‌పైరిడినియం క్లోరైడ్ మొదలైన పదార్థాలు శరీరంలో ప్రతికూల ప్రతిచర్యలను కలిగిస్తాయని వీరి అధ్యయనంలో వెల్లడైంది. ఇది మధుమేహం ముప్పును పెంచుతుందట.ఆ తర్వాత మూత్రపిండాల సమస్యలు, దంత క్షయానికి దారి తీస్తుందట. నోటి దుర్వాసన పోవాలంటే మౌత్ వాష్ కాకుండా ఏం చేయాలి? వాటి ప్రత్యామ్నాయాలు ఏమైనా ఉన్నాయా? అని ఆలోచిస్తున్నారా.. ఈ చిట్కాలు ట్రై చేయండి. దంతాల మధ్య ఆహారం పేరుకుపోతే నోటి నుంచి దుర్వాసన వ్యాపిస్తుంది. ఆపిల్, క్యారెట్ వంటి పండ్లను క్రమం తప్పకుండా నమిలి తింటే ఈ సమస్య ఉండదు. ఇది దంతాల మధ్య ఆహారం చిక్కుకోకుండా చేస్తుంది. అలాగే లవంగాలను నోటిలో పెట్టుకోవచ్చు. లవంగాలను నీటిలో నానబెట్టి ఆ నీటితో పుక్కిలించినా ప్రయోజనం ఉంటుంది. ఇది దుర్వాసనను తొలగిస్తుంది.రోజుకు రెండుసార్లు తప్పకుండా బ్రష్ చేయాలి. ఉల్లి, వెల్లుల్లి వంటి ఘాటైన వాసనలు ఉన్న ఆహారాన్ని తిన్న తర్వాత అయితే మర్చిపోకుండా బ్రష్ చేయాలి. రోజూ బ్రషింగ్‌తో నాలుకను శుభ్రం చేసుకోవాలి.నోటి దుర్వాసనను పోగొట్టడానికి గ్రీన్ టీ, బ్లాక్ టీ తాగవచ్చు. టీ నోటిలో దుర్వాసన కలిగించే బ్యాక్టీరియాను నిరోధిస్తుంది. మౌత్ వాష్‌కు బదులుగా టీ ట్రీ ఆయిల్, పెప్పర్‌మింట్ ఆయిల్, లెమన్ ఆయిల్ ఉపయోగించవచ్చు.



# ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు తొలి వ్యాక్సిన్

## 67 ఏళ్ల రోగిపై ట్రయల్స్!




వైద్య చరిత్రలోనే తొలిసారిగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు వ్యాక్సిన్ కనుగొన్నారు. దీనిని శుక్రవారం యూకేకి చెందని ఓ ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగిపై ప్రయోగించారు.మొట్టమొదటి సారిగా ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాక్సిన్ ట్రయల్ చేసి, దాని పనితీరును కోటి ఆశలతో పరిశీలిస్తున్నారు. ఇదే విజయవంతమైతే వేలాది మంది ప్రాణాలను కాపాడేందుకు గ్రౌండ్ బ్రేకింగ్ సామర్థ్యాన్ని సంపాదించినట్లు అవుతుంది. ప్రపంచంలోని అత్యధిక మరణాలకు ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రధాన కారణం. ప్రతీయేట 1.8 మిలియన్ల మంది దీని వల్ల మరణిస్తున్నారు. ఇప్పటికే %దీమీ%116 పేరిట ఈ వ్యాధికి వ్యాక్సిన్ కనుగొనగా ఈ రోజు తొలిసారిగాలో ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగిపై ప్రయోగాత్మకంగా వ్యాక్సిన్‌ను వాడారు. జానస్జ్ రాక్జ్‌కు జబ్ అనే 67 ఏళ్ల రోగికి ఆరు సిరంజిల వ్యాక్సిన్ ఇచ్చారు. వీటిల్లో ప్రతి వ్యాక్సిన్ క్యాన్సర్ కణితుల విభిన్న భాగానికి సంబంధించిన జన్యు పదార్థాన్ని కలిగి ఉన్నాయి. రోగి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థలోని ఐదు బిలియన్ కణాలపై దాడి చేసే సామర్థ్యం ఈ వ్యాక్సిన్లకు ఉంది. ఈ వ్యాక్సిన్‌ను బయోఎన్‌టెక్ కంపెనీ తయారు చేసింది. వ్యాధి అత్యంత సాధారణ రూపమైన నాన్-స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ చికిత్సకు 116 వ్యాక్సిన్ ప్రయోగించారు.వైద్యుల ప్రకారం.. ఈ ప్రయోగాత్మక వ్యాక్సిన్ యూనివర్శిటీ కాలేజ్ లండన్ హాస్పిటల్ కీమోథెరపీ కంటే చాలా ఖచ్చితత్వంతో పని చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇది ఆరోగ్యకరమైన కణాలపై ఏ విధమైన నష్టాన్ని కలిగించదు. నొప్పి లేకుండా వ్యాధిని నివారించవచ్చు. ఇది కీమో కంటే చాలా బెటర్ ట్రీట్‌మెంట్ అని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, వ్యాక్సిన్ రోగి శరీరంలోని క్యాన్సర్ కణితులను గుర్తించి, వాటిపై పోరాడటానికి రోగుల రోగనిరోధక వ్యవస్థలకు శిక్షణ ఇస్తుంది. ఇది రోగనిరోధక ప్రతిస్పందనను అణిచివేసే కణాలను సమర్థవంతంగా తొలగించగలుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వ్యాక్సిన్ రోగి రోగనిరోధక శక్తిని పెంచుతుందని, 12 నెలల్లో విడతల వారీగా మోతాదులను అందిస్తామని అంటున్నారు.నాన్-స్మాల్ సెల్ వ్యాక్సిన్ ప్రయోగం విజయవంతమైతే నాలా లంగ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న వందలా మందికి ఉపయోగపడుతుంది. వ్యాక్సిన్ ప్రయోగంలో నేను మొదటి వ్యక్తిగానా, వందో వ్యక్తినా అనే విషయంతోనాకు పట్టింపు లేదు. అది నాకు సహాయపడుతుందని నేను నమ్ముతున్నాను. వ్యాక్సిన్ వేగంగా ఉత్పత్తికి వెళితే ఇతర రోగుల ప్రాణాలు కాపాడవచ్చు.-19 వ్యాక్సిన్‌లు మిలియన్ల మందికి సహాయపడింది. ఇది లక్షలాది మందికి సహాయం చేస్తుందని తొలి వ్యాక్సిన్ వేయించుకున్న జానస్జ్ రాక్జ్‌కు జబ్ తెలిపాడు.

**నాన్-స్మాల్ సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ అంటే ఏమిటి ?**
నాన్-స్మాల్ సెల్ ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధి. ఇది సైలెంట్‌గా శరీరంలో వృద్ధి చెందుతుంది. వ్యాధి నిర్ధారణ సమయానికి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తుంది. కాబట్టి ముందుగానే గుర్తించి, చికిత్స చేయడం చాలా అవసరం. చాలా వరకు ధూమపానం వల్ల ఈ వ్యాధి సంభవిస్తుంది. ఈ వ్యాధి సోకిన వారిలో కేవలం పావు వంతు మంది మాత్రమే ఐదు సంవత్సరాలు జీవించ గలుగుతారు. రోగుల మెదడు, కాలేయం, చర్మం, శోషరస గ్రంథులు, అడ్రినల్ గ్రంథులతో సహా శరీరంలోని ఇతర భాగాలకు క్యాన్సర్ కణాలు వేగంగా వ్యాపిస్తాయి. ఈ పరిస్థితిని మెటాస్టాటిక్ నాన్-స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్ అంటారు. సుదీర్ఘకాల దగ్గు, ఛాతీ నొప్పి, అలసట వంటి లక్షణాలు ఉంటే తక్షణమే వైద్యులను సంప్రదించాలి.

# దీర్ఘాయుష్షు సీక్రెట్స్...

గతంలో కంటే ఇప్పుడు అందరికీ ఆరోగ్య స్పృహ బాగా పెరిగింది. ముఖ్యంగా కరోనా తర్వాత మనుషుల జీవనశైలిలో చాలా మార్పులు వచ్చాయి. కొన్ని నెలల క్రితం మనుషుల ఆరోగ్య, జీవన ప్రమాణా లపై ది గ్లోబల్ లాంగేవిటీ సర్వే నిర్వ హించింది.భారతదేశంతో సహా సుమారు 25 దేశాలలో ఈ సర్వే నిర్వహించారు. మొత్తం 14,000 మంది అభిప్రాయాలను సేకరించారు. భారతదేశంలో, సుమారు 1,000 మంది వ్యక్తులు సర్వేలో పాల్గొన్నారు. ఆరోగ్యంగా, దీర్ఘకాలం జీవించ డానికి



సంబంధించి వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందు లో చాలా మంది తమ ఆయు ప్రమాణాన్ని మరింతగా పెంచుకోవాలని భావిస్తున్నారట. ఇదిలా ఉంటే మన దేశ ఆరోగ్య సంరక్షణ రంగ సామర్థ్యాలు, అవకాశాలు, సవాళ్లపై చర్చించేందుకు టీవీ9 నెట్‌వర్క్, సౌత్ ఫస్ట్ సంయుక్తంగా మొదటి 'దక్షిణ్ హెల్త్‌కేర్ సమ్మిట్ 2024'ను హైదరాబాద్‌లో ఆగస్టు 3న నిర్వహించింది. ఈ సదస్సులో అపోలో హాస్పటిల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా సైన్స్ సాధించిన పురోగతి, సవాళ్లు, దీర్ఘాయువుకు సంబంధించి పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను పంచుకు న్నారు. అలాగే హెల్త్ కేర్ రంగంలో AI పాత్రను కూడా చర్చించారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో అపో లో హాస్పిటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి ప్రారంభోపన్యాసంతో కాన్క్లేవ్ ప్రారంభమైంది.

# మార్కెట్

## సరికొత్త లుక్లో టీవీఎస్ జుపిటర్.. టాప్ క్లాస్ ఫీచర్స్.. ధర కూడా చాలా తక్కువే..!



మన దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లలో టీవీఎస్ జుపిటర్ ఒకటి. మన భారతీయ ఆటోమార్కెట్లో టీవీఎస్ జుపిటర్ కు ఫ్యామిలీ వర్గాల నుంచి మంచి డిమాండే ఉంది.ఈ స్కూటర్ ను తొలుత 2013లో మార్కెట్లోకి తీసుకొచ్చారు. హెూండా నుంచి అందుబాటులో ఉన్న యాక్టివాకు గట్టి పోటినిచ్చి నిలబడిన ఏకైక స్కూటర్ ఇదేనని మార్కెట్ వర్గాలు సైతం చెబుతుంటాయి. కాగా ఈ జుపిటర్ కొత్త మోడల్ ఇప్పుడు మన దేశంలో లాంచ్ అయ్యింది. 2024 టీవీఎస్ జుపిటర్ 110 పేరుతో దీనిని తీసుకొచ్చారు. దీని ధర రూ. 73,700(ఎక్స్ షోరూం) నుంచి ప్రారంభమవుతుంది.

**సరికొత్త డిజైన్..**
ఈ కొత్త మోడల్ ప్రధానంగా చెప్పాల్సిందే డిజైన్ గురించే. 2024 టీవీఎస్ జుపిటర్ 110లో డిజైన్ పరంగా చాలా మార్పులు చేశారు. చూడగానే ఆకట్టుకునే విధంగా రూపొందించారు. ముందు వైపు ఎల్‌ఈడీ లైట్ బార్ టర్న్ ఇండికేటర్లతో కలిపి ఉంటుంది. ఎల్‌ఈడీ హెడ్ ల్యాంప్ ను కొత్త కలర్ స్కీమ్లో తీసుకొచ్చారు. స్కూటర్ వెనుకవైపు ఎల్‌ఈడీ టైల్ ల్యాంప్, టర్న్ ఇండికేటర్లతో వస్తుంది. అలాగే త్వరగా స్క్రాచ్ లు పడకుండా ఉండేందుకు గ్లాస్ బ్లాక్ ప్లాస్టిక్ ను బండికి కవరప్ గా వాడింది. సీటుగా పాతదాని కన్నా కొంచెం పెద్దదిగా ఉంటుందని టీవీఎస్ పేర్కొంది.

**ఇంజిన్ సామర్థ్యం మెరుగు..**
2024 టీవీఎస్ జుపిటర్ 113.3సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్ ఫ్యూయల్ ఇంజెక్షన్ తో వ్తుంది. ఇది 5000 ఆర్పీఎం వద్ద 7.91బీహెచ్పీ గరిష్ట శక్తిని, 9.2ఎన్ఎం టార్క్ ని ఉత్పత్తి చేస్తుంది. దీనిలో సీవీటీ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఉంటుంది. దీనికి ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రిక్ అసిస్ట్ ను ఇచ్చారు. దీని ద్వారా 9.8 ఎన్ఎం వరకూ టార్క్ అవుట్ పుట్ ని పెంచుకోవచ్చు. ఇది స్టాండ్ స్టిల్ గా వెళ్తున్నప్పుడు, ఓవర్ టేకింగ్ చేసే సమయంలో ఉపయోగపడుతుంది. ఇది గరిష్టంగా గంటకు 82 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.

**ఫీచర్లు ఇవి..**
టీవీఎస్ మోటార్ కంపెనీ కొత్త జుపిటర్ లో కొన్ని ప్రత్యేకమైన ఫీచర్లను పరిచయం చేసింది. సీటుకింద రెండు హెల్మెట్లు పెట్టుకునేంత స్థలం అందిస్తోంది.

# మారుతీ సుజుకీకి టాటా 'పంచ్'..

ఇప్పటి వరకూ మన దేశంలో టాప్ సెల్లింగ్ కార్లు అంటే అవి మారుతీ సుజుకీ నుంచే ఉండేవి. తక్కువ ధరలో బెస్ట్ ఇన్ క్లాస్ ఫీచర్లను అందించడంతో మారుతీ సుజుకీ ముందు వరుసలో ఉంటుంది.చిన్న సైజ్ కార్లను అనువైన బడ్జెట్లో అందిస్తుండటంతో చాలా ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేస్తున్నారు. ఈక్రమంలో గత కొన్నేళ్లుగా మన దేశంలో ఎక్కువగా అమ్ముడవుతున్న కార్ల జాబితాలో మారుతీ సుజుకీకి చెందిన వ్యాగన్ ఆర్ నిలుస్తూ వస్తోంది. అయితే దాని స్థానానికి తొలిసారి టాటా కంపెనీ చెక్ చెప్పింది. టాటా నుంచి వస్తున్న మైక్రో ఎస్‌యూవీ టాటా పంచ్ ఆ స్థానాన్ని ఆక్రమించింది. ఈ ఏడాది అంటే 2024లో జూలై వరకూ అంటే ఏడు నెలల కాలంలో మన దేశంలో జరిగిన కార్ల విక్రయాలు గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది. మార్కెట్ రీసెర్చ్ సంస్థ జాటో డైనమిక్స్ డేటా అందిస్తున్న వివరాల ప్రకారం ఈ ఏడు నెలల కాలంలో అత్యధికంగా అమ్ముడైన కారుగా టాటా పంచ్ నిలిచింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**కార్ల అమ్మకాలు ఇలా..**
2024లో ఏడు నెలలు అంటే జనవరి నుంచి జూలై వరకూ దేశంలో అమ్ముడైన కార్ల వివరాలు పరిశీలిస్తే టాటా పంచ్ 1.26లక్షల యూనిట్ల విక్రయాలతో టాప్ ప్లేస్ లో నిలిచింది. ఆ తర్వాత మారుతీ సుజుకీ వ్యాగనార్ 1.16లక్షల యూనిట్లను విక్రయించి రెండో స్థానంలో నిలిచింది. మూడు స్థానంలో 1.09లక్షల యూనిట్ల విక్రయాలతో హ్యూందాయ్ క్రెటా నిలిచింది. మారుతీ సుజుకీకి చెందిన బ్రెజ్జా 1.05లక్షల విక్రయాలతో నాలుగో స్థానం, 1.04లక్షల యూనిట్ల విక్రయాలతో మారుతీ సుజుకీ ఎర్టిగా ఐదో స్థానంలో




నిలిచింది.

**మైక్రో ఎస్‌యూవీ విభాగంలో తిరుగులేదు..**
మైక్రో ఎస్‌యూవీ విభాగంలో టాటా పంచ్ తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. దేశంలోనే నంబర్ వన్ గా కితాబును అందుకుంటోంది. ఈ క్రమంలో మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ కారును వెనక్కి నెట్టి అమ్మకాల్లో అగ్రస్థానలో నిలిచింది. తమ విజయానికి ప్రధాన కారణాలను టాటా సంస్థ విశ్లేషించింది. మైక్రో ఎస్‌యూవీ విభాగంలో పూర్తి స్థాయి ఎస్‌యూవీ ఫీచర్లను టాటా పంచ్ కారులో అందివ్వడం, అది కూడా అతి తక్కువ ధరకే వాటిని అందివ్వడంతో అందరూ వీటివైపు మొగ్గుచూపుతున్నట్లు పేర్కొంది. అంతేకాక ఈ కారు మొత్తం మూడు వేరియంట్లలో అందుబాటులో ఉండటం కూడా మేలు చేస్తోందని టాటా చెబుతోంది. ఇప్పటి వరకూ అయిన సేల్స్ పరిశీలిస్తే దాదా 47శాతం సేల్స్ ఎలక్ట్రిక్, సీఎన్జీ వేరియంట్లే ఉన్నాయని వివరిస్తోంది. ఇతర కంపెనీల్లో పెట్రోల్ కు ప్రత్యామ్నాయంగా సీఎన్జీ లేదా డీజిల్ ఆప్షన్లు మాత్రమే ఉన్నాయని, తమ టాటా లో ఎలక్ట్రిక్ ఉండటం కూడా సేల్స్ పెరగడానికి ప్రధాన కారణంగా టాటా గ్రూప్ వర్గాలు చెబుతున్నాయి.

**జూలైలో మాత్రం నాలుగో స్థానం..**
ఇక్కడ గమనించాల్సిన మరో అంశం ఒకటి ఉంది. అదేంటంటే గత నెల అంటే జూలైలో అమ్ముడైన కార్లను పరిశీలిస్తే టాటా పంచ్ బాగా వెనుకబడింది. ఓవరాల్ గా టాప్ ఉన్న కారు జూలైలో మాత్రం నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. జూలైలో హ్యూందాయ్ క్రెటా అత్యధిక అమ్మకాలు చేసిన కారుగా నిలిచింది. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ ను కూడా ఇది వెనక్కి నెట్టడం విశేషం.

# కేవలం రూ.1,499 రీఛార్జ్‌తో 336 రోజుల వ్యాలిడిటీ

**బీఎస్ఎన్ఎల్‌లో బెస్ట్ ప్లాన్.. మరి జియోలో..**
ప్రైవేట్ టెలికాం కంపెనీలు గత నెలలో తమ మొబైల్ టారిఫ్‌లను పెంచాయి. ఆ తర్వాత చాలా మంది వినియోగదారులు తమ నంబర్‌లను ప్రభుత్వ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్‌కి పోర్ట్ చేస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్ ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించింది. అయితే, చందాదారుల పరంగా దేశంలోని అతిపెద్ద టెలికాం కంపెనీ అయిన జియో ఇప్పటికీ తన అనేక ప్లాన్‌లలో మంచి ఆఫర్‌లను అందిస్తోంది. బీఎస్ఎన్ఎల్, జియోలు 336 రోజుల చెల్లుబాటుతో ప్లాన్‌ను కలిగి ఉన్నాయి. ఈ రెండు కంపెనీలలో ఏది దీర్ఘకాల వ్యాలిడిటీ ప్లాన్‌లలో ఎక్కువ ప్రయోజనాలను




అందిస్తోందో తెలుసుకుందాం?

**నాలుగు రోజుల పాటు విద్యాసంస్థలు బంద్.. ఉత్తర్వులు జారీ**

**బీఎస్ఎన్ఎల్ 336 రోజుల ప్లాన్:**
బీఎస్ఎన్ఎల్ ఈ లాంగ్ వాలిడిటీ రీఛార్జ్ ప్లాన్ ధర రూ. 1,499. ఈ ప్లాన్‌లో వినియోగదారులు 336 రోజుల పాటు అపరిమిత వాయిస్ కాలింగ్ ఆఫర్‌ను పొందుతారు. ఇది మాత్రమే కాకుండా, ఈ ప్లాన్‌లో వినియోగదారులు ఢిల్లీ, ముంబైలోని ఎంటీఎన్ఎల్ నెట్‌వర్క్‌లో ఉచిత రోమింగ్ ప్రయోజనాన్ని కూడా పొందుతారు.ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులు మొత్తం 24 డేటా ప్రయోజనాన్ని పొందుతారు. వినియోగదారులు ప్రతిరోజూ 100 ఉచిత SMSల ప్రయోజనాన్ని కూడా పొందుతారు. అయితే, బీఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్‌లో ఎలాంటి అదనపు ప్రయోజనాలను అందించదు. ఈ ప్లాన్ కోసం వినియోగదారులు రోజుకు దాదాపు రూ. 4.5 వెచ్చించాల్సి ఉంటుంది.

**జియో 336 రోజుల ప్లాన్?**
జియోలో ఈ ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ రూ. 1899లో అందుబాటులో ఉంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు 336 రోజుల చెల్లుబాటును అందిస్తారు. దీనిలో వినియోగదారులు దేశవ్యాప్తంగా ఏదైనా టెలికాం నెట్‌వర్క్‌లో అపరిమిత ఉచిత కాలింగ్, మొత్తం 24GB డేటా ప్రయోజనాన్ని పొందుతారు. ఇది కాకుండా, వినియోగదారులు మొత్తం 3,600 ఉచిత SMSల ప్రయోజనాన్ని పొందుతారు. జియో ఈ రీఛార్జ్ ప్లాన్‌లో వినియోగదారులు జియో టీవీ, జియో , జియో క్లౌడ్ ఉచిత సభ్యత్వాన్ని పొందు తారు. జియో ఈ ప్లాన్ కోసం వినియోగదారులు ప్రతిరోజూ దాదాపు రూ.5.65 ఖర్చు చేయవలసి ఉంటుంది.

# క్రెడిట్ కార్డ్స్ వాడేవారికి షాకింగ్

## సెప్టెంబర్ 1 నుంచి కొత్త రూల్స్



దేశంలో నేడు కోట్లాది మందికి క్రెడిట్ కార్డులు ఉన్నాయి. సెప్టెంబర్ 1 నుండి దేశంలో కొన్ని క్రెడిట్ కార్డ్ నియమాలు మారుతున్నాయి. ఇవి ఏమిటో తెలుసుకోండి.హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యుటిలిటీ లావాదేవీలపై రివార్డ్ పాయింట్లపై పరిమితిని విధించనుంది. ఈ లావాదేవీలపై కస్టమర్‌లు నెలకు 2,000 పాయింట్ల వరకు మాత్రమే ఉంటాయి. నిర్దిష్ట వ్యయ వర్గాల్లో రివార్డ్ చేరికను నియంత్రించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**టెలికాం, కేబుల్ రివార్డ్‌లపై పరిమితి:**
సెప్టెంబర్ 1 నుంచి టెలికాం, కేబుల్ లావాదేవీలు నెలకు 2,000 పాయింట్లకు పరిమితం కానున్నాయి. ఈ లావాదేవీలు నిర్దిష్ట వ్యాపారి కేటగిరీ కోడ్‌ల కింద ట్రాక్ అవుతాయి. ఈ పరిమితి వివిధ ఖర్చు వర్గాలలో క్రెడిట్ కార్డ్‌ల సరైన వినియోగాన్ని నిర్ధారిస్తుంది.
థర్డ్-పార్టీ విద్యా చెల్లింపులకు రివార్డ్‌లు లేవు:హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఇకపై థర్డ్-పార్టీ యాప్‌ల ద్వారా విద్య చెల్లింపులకు రివార్డ్ పాయింట్‌లను అందించదు. సెప్టెంబర్ 1 నుండి అమలులోకి వస్తుంది. ఈ మార్పు అధికారిక ఛానెల్‌ల ద్వారా ప్రత్యక్ష చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. అర్హతగల లావాదేవీలు తప్పనిసరిగా విద్యా సంస్థ వెబ్‌సైట్ లేదా మెషీన్‌ల ద్వారా చేయాలి.

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లో మార్పులు:**
సెప్టెంబర్ 2024 నుండి ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లపై చెల్లించాల్సిన కనీస మొత్తాన్ని తగ్గిస్తుంది. చెల్లింపు గడువు తేదీ కూడా 18 నుండి 15 రోజులకు తగ్గించనుంది. ఈ మార్పులు కార్డుదారుల ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించే లక్ష్యంతో ఉన్నాయి.

**UPIలో రూపే క్రెడిట్ కార్డ్:**
సెప్టెంబరు 1, 2024 నుండి యూపీఐ, ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో చెల్లింపుల కోసం క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగించే కస్టమర్‌లు ఇతర చెల్లింపు సేవా ప్రదాతల క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగిస్తున్న వారి రివార్డ్ పాయింట్‌లను పొందుతారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా క్రెడిట్ కార్డ్‌ల కోసం రివార్డ్ పాయింట్లు, ప్రయోజనాలలో సమానంగా ఉండేలా చూడాలని బ్యాంకులను ఆదేశించింది.



## పెద్దపల్లి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తాళ్ళ పల్లి మనోజ్ గౌడ్





**సుల్తానాబాద్, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ను బీసీ సంక్షేమ సంఘంజిల్లా అధ్యక్షులు నియమిస్తున్నట్లు జాతీ య బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నియామక పత్రంను అందజేశారు.శుక్రవారం హైదరాబాద్ బీసీ భవన్ లో ఉత్తర్వుల కాపీని అందజేశారు.ఈ సందర్భం గా మనోజ్ గౌడ్ మాట్లాడుతూ బీసీ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రా ష్ట్ర ప్రభుత్వం, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చే యాలని కోరారు.మండల పట్టణ కమిటీల తోపా టు గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి బీసీ ఉద్య మాన్ని బలోపేతం చేస్తామని చెప్పారు.నియామ కానికి సహకరించిన జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కి,రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ కి,రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ తం గెలపల్లి రాజ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలుపు తున్నాను.

## భూమి కేటాయించాలని ఆర్‌డిఓకి వినతి



**మంథని ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
పెద్దపెల్లి జిల్లా మంథని గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు) కు ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ టీ శ్రీలత ఆర్ డి ఓ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీలత మాట్లాడుతూ 2019 సంవత్సరంలో కళాశాల ఏర్పాటు జరిగిందని స్వంత భవనం ఏర్పాటుకు భూమి కేటాయించాలని ఆమె పేర్కొన్నారు. కిరాయి భవనంలో కళాశాల నిర్వహణ నిర్వహిస్తుండగా గదులు సరిపోవడం లేదని ప్రస్తుతం ఎంపీసీ, బైపిసి విద్యార్థులు విద్యను అభ్యర్థిస్తున్నారని ఇంకా అదనంగా గ్రూపులు వస్తే గదులు లేకపోవడంతో వెనక్కి వెళ్లాయాని అన్నారు . ఆమె వెంట అధ్యాపకులు రజిత, శైలజ ఉన్నారు.

## ఫెర్టిలైజర్ దుకాణంలో చోరీ

**మంథని ఆగస్టు 23 నినాదం న్యూస్ :**
మంథని ప్రధాన చౌరస్తా చకిలం కృష్ణమూర్తి ఫెర్టిలైజర్ దుకాణంలో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గురువారం రాత్రి గుర్తు తెలయని వ్యక్తులు వెనుక ఉన్న కిటికీని తొలగించి దుకాణంలోకి ప్రవేశించాడు. దుకాణంలో ఉన్న 2000 రూపాయలను అపహరించినట్లు మంథని ఎస్ఐ డి రమేష్ తెలిపారు .బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామారు.

## ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగు పరచండి

### -ఆరోగ్యశాఖ మంత్రిని కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**గోదావరిఖని ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
కోల్ బెల్ట్ ప్రాంతమైన రామగుండం నియోజకవర్గం లోని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని రామగుండం ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ కోరారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి రామగుండం ప్రాంతంలోని వైద్య సేవలపై చర్చ జరిపారు. అలాగే ఈ ప్రాంతంలో చాలావరకు బీద ప్రజలు ఉన్నారని, వారికి పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని కోరారు. అలాగే గోదావరిఖని ఆస్పత్రిలో కాతల్యాబ్ డయోగ్న స్టిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలని మరింత సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, అలాగే డాక్టర్ల సంఖ్య పెంచి సిబ్బంది కొరత లేకుండా చూడాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కోరారు. దీనికి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించినట్లు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ తెలిపారు.

## ఆ సత్యనారాయణ స్వామి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

### -మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్

**గోదావరిఖని ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ సతీమణి మక్కాన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతానికి భారీ ఎత్తున మహిళలు, ముత్తయిదువాలు వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.రామగుండం నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అదేవుడిని వేడుకున్నారు.



# జ్వర పీడితుల్లో ఆ మూడు ప్రాంతాలవారే అధికం

**పెద్దపల్లి ప్రతినిధి, పెద్దపల్లి రూరల్ ఆగస్టు 23( నినాదం):**
పెద్దపల్లి ఆసుపత్రికి వస్తున్న రోగుల్లో అధిక శాతం మూడు ప్రాంతాల వారే ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పెద్దపల్లి పట్టణంతోపాటు చందపల్లి, పెద్దకల్వల నుంచి ఎక్కువమంది జ్వర పీడితులు ఆసుపత్రికి వస్తున్నట్లు తేలింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి వస్తున్న రోగుల సంఖ్యను ఆరాతీసి, ఏ ప్రాంతం వారు ఎక్కువగా ఉన్నారో తనకు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో నమోదైన రోగుల వివరాలను బట్టి మూడు ప్రాంతాల నుంచి రోగులు అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

**చందపల్లిలో ఇంటింటా జ్వరాలే**

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లిలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఇంటింటా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులే అనారోగ్య సమస్యలకు కారణమని తెలుస్తోంది. గ్రామంలోని వీధుల్లో పిచ్చి మొక్కలు, పారిశుధ్య లోపం కనిపిస్తోంది. అలాగే గ్రామంలో ఇళ్ల మధ్య అశుభ్రత నెలకొన్నది. నివాసాల పక్కనే పశువులను ఉంచడం వల్ల దోమల సమస్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో గ్రామంలో చాలా మంది జ్వరాలతో బాధపడుతున్నారు. ఒంటి నొప్పులతో కదలలేకపోతున్నారు. ఒకరితో మొదలైన జ్వరాలు ఇంటిల్లిపాదికి సోకుతున్నాయి. జ్వరాలు, వంటినొప్పుల ప్రభావం వారం నుంచి 15 రోజుల వరకు ఉంటుందని రోగులు తెలిపారు. మరోవైపు చందపల్లిలో పరిసరాల అశుభ్రత తో పాటు గ్రామంలో ఎక్కువ మంది పాఠశాల వద్దనున్న బోర్ నీళ్లు తాగుతున్నారని స్థానికులు తెలిపారు. గ్రామంలో జ్వరాల ప్రభావం అధికం కావడానికి తాగునీటి వల్ల సమస్య ఏమైనా ఉందా అనే స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.







**కారణాలేమిటో?**

జిల్లా వ్యాప్తంగా జ్వరాలు విజృంభి స్తున్నాయి. అయితే కొన్ని గ్రామాల్లో జ్వర పీడితుల సంఖ్య అధికంగా కనిపిస్తోంది. దీనికి కారణాలు ఏమిటనేది తేలాల్సి ఉంది. పెద్దపల్లి, పెద్ద కల్వల, చందపల్లిలో జ్వర పీడితుల అధికంగా ఉన్నట్లు తేలడంతో అధికారులు అక్కడి పరిస్థితులపై దృష్టి సారించనున్నారు.

## సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటించాలి

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



**సుల్తానాబాద్, ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద అందిం చే సన్న బియ్యం నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లా ల్ అన్నారు.శుక్రవారంఅదనపుకలెక్టర్ శ్యామ్ ప్ర సాద్ లాల్ సుల్తానాబాద్ మండలంలోని జిల్లా ప రిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, మాట్లాడుతూ పౌర సరఫ రాల శాఖ కమిషనర్ ఆదేశాలతో జిల్లాలో వివిధ సంక్షేమ వసతి గృహాలు,గురుకులాలు,కేజీబీవీ లు, ప్రభుత్వ పాఠశాలలు అంగన్వడీ కేంద్రాల లో ఆకస్మిక తనిఖీలు ని ర్వహిస్తూ విద్యార్థులకు అందిస్తున్న సన్నబియ్యం నాణ్యతను పరిశీలిం చడం జరుగుతుందని తెలిపారు.సన్న బియ్యం నాణ్యత పరిశీలనలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుల్తానాబాద్లో అం దిస్తున్న సన్న బియ్యం నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.సన్నబియ్యం నాణ్యత ప్రమాణా లలో ఎటువంటి లోపాలు ఉన్న బాధ్యులపై కఠి న చర్యలు ఉంటాయని అదనపు కలెక్టర్ అధికా రులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సు ల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రె డ్డి,జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,జిల్లా పౌరసర ఫ రాల సంస్థ మేనేజర్ పాఠశాల సిబ్బంది విద్యార్థి ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నా రు.

## రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సిగ్గుచేటు



**సుల్తానాబాద్, ఆగస్ట్ 23 (నినాదం న్యూస్):**
రుణమాఫీ జరిగిన వారే రాస్తారోకో చేయడం సి గ్గుచేటని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిను పాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్,శ్రీగిరి శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భం గావారు వి లేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్ర భుత్వం సీఎం రేవంత్ రెడ్డి రైతుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారని ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయ డం దేశంలో ఎక్కడ జరగలేదని రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకుం టున్నారని అన్నారు.పదేళ్ల టిఆర్ఎస్ ప్రభు త్వంలో రైతులను ప్రజలను పట్టించుకున్న పా పాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే అ సూయతో రోడ్లెక్కడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి శ్రీధర్ బాబు,పెద్దపల్లి ఎమ్మె ల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయని,బి ఆర్ఎస్ నాయకులు ఇవన్నీ చూస్తూ తట్టుకోలేక పోతున్నారని అన్నారు. సుల్తానాబాద్ సొసైటీ లో 1120 మందికి దాదాపు 6 కోట్ల పైన రైతుల కు రుణమాఫీ జరిగిందని, కొన్ని సాంకేతిక కార ణాలతో కొందరిది ఆగిపోవడంతో రైతు వేదికల్లో అధికారులు వాటిని సరి చేసే క్రమంలో నిరంత రం పని చేస్తు న్నారని అన్నారు. రైతు భరోసా క్రింద రైతులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయ లు కూడా ఇస్తానని సీఎం ప్రకటించారని పేర్కొ న్నారు. బిఆర్ ఎస్ నాయకులు రుణమాఫీ జ రిగిన వారు తిరిగి ప్రభుత్వానికి ఇచ్చి అప్పుడు రోడ్డు ఎక్కాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, కుమార్ కిషోర్,రాజలింగం,సురేష్ రెడ్డి,రవి, శ్రీ ను,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టెండర్లు పూర్తయిన పనులను వెంటనే ప్రారంభించాలి

- రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లిప్రతినిధి,ఆగస్టు23(నినాదం):**
రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో రామగుండం కార్పొరేషన్ అభివృద్ధి పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి శుక్రవారం కలెక్టర్ సమీక్షించారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్.ఐ.డి.సి) నిధుల ద్వారా చేపట్టిన నగరాభివృద్ధి పనుల వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. టెండర్లు పూర్తయిన రోడ్లు, డ్రైన్లు, లైటింగ్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించి గడువులోగా పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఈ శివానంద్, ఈఈ రామణ్, అధికారులు పాల్గొన్నారు.

భూ సేకరణ నోటిఫికేషన్ విడుదల చేయాలి.

ఎన్టిపీసీలోని తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి -2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నోటిఫికేషన్ విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం భూ సేకరణ పైఅదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో పాటు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అంతర్గాం మండలం మొగల్ పహాడ్ గ్రామంలో తెలంగాణ పవర్ ప్లాంట్ స్టేజి 2 యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన 600 ఎకరాల భూసేకరణ కోసం నోటిఫికేషన్ భూ సేకరణ చట్టం 2013 ప్రకారం విడుదల చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి ద్వారా టోపోగ్రాఫికల్, జియో టెక్నికల్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు ఎన్టిపిసి సేకరించిన 9543 ఎకరాల భూమికి మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డిఓ బి.గంగయ్య , సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టిటిఎస్ అంతర్గాం పాఠశాలలో విద్యార్థులకి స్పోర్ట్స్ అండ్ గేమ్స్





**గోదావరిఖని ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
అంతర్గాం మండల పరిధిలోని టిటిఎస్ అంతర్గాం జడ్పీఎచ్ఎస్ పాఠశాలలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ విద్యార్థులచే నిర్వహించారు. పాఠశాల పిఈటీ శోభారాణి ఆధ్వర్యంలో హెచ్ఎం కె.ఏకాంబరం పర్యవేక్షణలో మండలంలోని తొమ్మిది పాఠశాలలైన కస్తూరిభా, మోడల్ స్కూల్ లింగాపూర్, జిల్లా పరిషత్ పాఠశాల పొట్యాల, యుపిఎస్ తదితర పాఠశాలల నుంచి నూట యాభై నుంచి రెండు వందల మంది విద్యార్థిని, విద్యార్థులచే క్రీడా పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడలు ప్రతిభావంతులైన విద్యార్థులను తయారుచేస్తాయన్నారు. క్రీడల ద్వారా జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. క్రీడా పోటీల్లో ముందుగా ఉదయం కబడ్డీ, కోకో మొదలైన ఆటలపోటీలు నిర్వహించారు.

పొందిన విజేతలు

వాలీబాల్ అండర్ 14 గర్ల్స్ మొదటి విజేత జెడ్పిహెచ్ఎస్ పొట్యాల, రెండవ విజేత జడ్పీహెచ్ఎస్ అంతర్గం.వాలీబాల్ అండర్ 17 బాయ్స్ మొదటి విజేతజెడ్పిహెచ్ఎస్ అంతర్గాం, రెండవ విజేత టిఎస్ మోడల్ స్కూల్ లింగాపూర్.వాలీబాల్ అండర్ 17 గర్ల్స్ మొదటి విజేత జడ్.పి.హెచ్.ఎస్ పొట్యాల, రెండవ విజేత జడ్పిహెచ్ఎస్ అంతర్గం.శనివారం అథ్లెటిక్ క్రీడలైన, షార్ట్ పుట్, పుట్ బాల్ తదితర పోటీలను ఆడిపించి విద్యార్థుల్లోని క్రీడా స్ఫూర్తి అందరికీ తెలిసే విధంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎం.షేక్, హెచ్ఎం కె.ఏకాంబరం, డిప్యూటీ ఎస్ఓ సురేష్, ఏజిఫ్ శ్రీను, జిల్లా పేట కార్యదర్శి దాసరి రమేష్, ఏపీజే అబ్దుల్ కలం ట్రస్ట్ చెర్మన్ రవి ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం అందుబాటులోకి తీసుకురావాలి

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిన భవనం
- దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు




**బెల్లంపల్లి ఆగస్టు 23 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవనం త్వరితగతిన నిర్మించి పట్టణ ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం నాయకులు కుంబాల రాజేష్,ఎల్తూరి శంకర్ లు మాట్లాడుతు గత ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు 2017లో 3 కోట్ల రూపాయల నిధులు,అదేవిధంగా సింగరేణి సంస్థ 3 ఎకరాల స్థలం కేటాయించగా సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఈ భవన నిర్మాణం పూర్తి కాలేదని అన్నారు.గతంలో ఈ స్థలాన్ని కొంతమంది కబ్జా చేయాలని చూడగా దళిత సంఘాల ఆధ్వర్యంలో వారిని ఎదుర్కోవడం జరిగిందన్నారు.అంతేకాకుండా ఈ భవన నిర్మాణం పరిసర ప్రాంతాలు మందుబాబులకు అడ్డాలుగా మారాయని,అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలకు నెలవు అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రభుత్వంలోని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి అంబేద్కర్ భవనానికి మరొక కోటి రూపాయల నిధులు తీసుకువచ్చి భవన నిర్మాణం వేగవంతంగా పూర్తిచేసి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.అదేవిధంగా సంబంధిత అధికారులు భవన నిర్మాణం కొరకు అయిన ఖర్చులపై శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు.భవన నిర్మాణం ఆలస్యం అవుతుండడతో గతంలో స్థానిక తాహసిల్దార్,ఆర్ డి ఓ,జిల్లా కలెక్టర్ లకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఫలితం శూన్యమే అయిందని అన్నారు.భవన నిర్మాణం విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ నైనా మార్చాలని కోరారు.అంబేద్కర్ భవనం ఆవరణ అంబేద్కర్ భవనం లాగానే ఉండాలి తప్ప ఇక్కడ కూరగాయల వ్యాపారాలు,అదేవిధంగా ఓ కాంట్రాక్టర్ ఇసుక,ఇటుక లాంటి వ్యాపారం చేస్తు భవనానికి,దలితులకు అవమానం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.ఇప్పటికైనా నూతన జిల్లా కలెక్టర్ చొరవ చూపి అంబేద్కర్ భవన నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకొని,భవన పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సమావేశంలో నాయకులు సబ్బని రాజనర్సు,రత్నం ఐలయ్య,నంది కొమురయ్య,చక్రధర్,పైడిమల్ల చంద్రశేఖర్,దాసరి ప్రతాప్,బందెల మురళి,మద్దెల గోపి తదితరులు పాల్గొన్నారు.

## 31లోగా అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోవాలి

**బెల్లంపల్లి ఆగస్టు 23 (నినాదం న్యూస్) :**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతలు కలిగిన విద్యార్థినీ,విద్యార్థులు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్,కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ ఏకాంబరం లు కోరారు.బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. బిఎ, బికాం,బి ఎస్ సి కోర్సులలో అడ్మిషన్లు ఉన్నాయని తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని వారు సూచించారు. వివరాలకు 9640279766,9346791768, 9502262490 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని వారు కోరారు.

## అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23 (నినాదం న్యూస్ )**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు రెన్యువల్ ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని అతిథి అధ్యాపక సంఘం (2152) జిల్లా అధ్యక్షుడు ముడిమడుగుల మారుతి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజునకొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కొమరం భీం చౌక్ నుండి ర్యాలీగా కలెక్టరేట్ వరకు వెళ్లి అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012 నుండి ప్రభుత్వ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ ఉత్తర్వుల కోసం ఎదురుచూసి సంవత్సరంలో 8 నెలలు మాత్రమే వేతనం తీసుకుంటూ అకాడమిక్ సంవత్సరం మొత్తం పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు ప్రస్తుతం రెగ్యులర్ అధ్యాపక నియామకంతో తమ ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రెగ్యులర్ నియామకాల తో సంబంధం లేకుండా తమకు ఉద్యోగ భద్రత కల్పించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 42 వేలు వేతనాలు చేసి, 12 నెలలు అందించాలన్నారు.

# మహిళా శక్తి పథకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**కాగజ్ నగర్ ఆగస్టు 23 (నినాదం న్యూస్):** ప్రభుత్వం మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహిస్తూ చేయూత అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మండల సమాఖ్య కార్యాలయం నందు మహిళ సంఘాలచే ఏర్పాటు చేయనున్న బల్క్ మిల్క్ సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళ శక్తి పథకంలో వివిధ రకాల వ్యాపార అంశాలను పొందుపరిచి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. మీ –సేవా కేంద్రాలు, పౌల్ట్రీ ఫార్మ్, చేపల పెంపకం, డైరీ ఫార్మ్, క్యాంటీన్లు తదితర అనేక అంశాలను మహిళా శక్తి పథకంలో పొందుపరచడం జరిగిందని, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి పథకం ద్వారా రుణ సదుపాయం కల్పించి వ్యాపార అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీకి సంబంధించిన డి.ఆర్.సి.సి. సెంటర్ ను పర్యవేక్షించి ఎన్.జి.ఓ.స్ భాగస్వామ్యంతో త్వరితగతిన పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. త్వరలో మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయనున్న అనిమల్ బర్త్ సెంటర్ ను పర్యవేక్షించి తక్షణమే పనులు మొదలు పెట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఈ క్రమంలో జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్ అంజయ్య, మండల తహసిల్దార్, పశు వైద్యశాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ పెన్షన్ యోజనపై అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని బ్యాంకులు మరియు జిల్లా లీడ్ మేనేజర్లకు అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) పై అవగాహన కల్పించేందుకు పింఛను నిధి నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ (పీఎఫ్ ఆర్డీఏ) ఆధ్వర్యంలో శుక్రవారం ఒక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో పీఎఫ్ఆర్డీఏ, తెలంగాణ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్బీసీ) సహకారంతో బ్యాంకులు మరియు జిల్లా లీడ్ మేనేజర్లు పాల్గొన్నారు. పీఎఫ్ఆర్డీఏ పూర్తికాల సభ్యురాలు మమతా శంకర్ అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ యోజన గురించి సమావేశంలో వివరించారు. 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల భారతీయులు ఈ పథకంలో చేరవచ్చని, 60 ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూ.1000 నుంచి రూ.5000 వరకు పింఛను పొందవచ్చని ఆమె తెలిపారు. తెలంగాణలో ఇప్పటికే 19.37 లక్షల మంది ఈ పథకంలో చేరినట్లు, దేశవ్యాప్తంగా 662 లక్షల మంది చేరినట్లు ఆమె వెల్లడించారు. ఎస్ఎల్బీసీ తరపున కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌బీఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రియవ్రత మిశ్రా మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా కల్పించే ఈ పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలోని బ్యాంకులు 1,21,259 మంది కొత్త సభ్యులను చేర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మరింత మందిని చేర్పించవచ్చని, బ్యాంకులు తమ ఆర్థిక సాక్షరతా కేంద్రాల ద్వారా ఈ దిశగా కృషి చేస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పీఎఫ్ఆర్డీఏ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ రూబీ వినాయక్ భవసాగర్, నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పి. హరీష్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి. శ్రీనివాస్ మరియు కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాకేష్ రోషన్ వర్మ పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వారందరూ అటల్ పెన్షన్ యోజన యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. బ్యాంకులు ఈ పథకాన్ని ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# రెబ్బెన సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దు చేయాలి

## రైతు సహకార సంఘం అవకతవకలపై పూర్తి విచారణ చేయాలి - బిజెపి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23(నినాదం న్యూస్) :** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల రైతు సహకార సంఘం లో అవినీతికి పాల్పడిన అధికారులు,పాలకవర్గం పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో రైతు వేదిక కార్యాలయం ముందు శుక్రవారం రోజున నిరాహార దీక్షా చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి రావడానికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి,రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కొర్రిల పేరుతో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని ఇంకా 70% రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు.ప్రజలు తాము ఓట్లు వేసిగెలిపించిన కాంగ్రెస్ నాయకులను, ఎమ్మెల్యేలనుగ నిలదీయాలని తమ తరపున పోరాటం చేయాలని రైతులు అడగాలని ఆ న్నారు రైతులందరికీ నిరుద్యోగులకు, ఉద్యోగులకు, మహిళలకు, నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతులందరికీ మొత్తం రూ.2 లక్షల రుణంమాఫీ చేసే వరకు బిజెపి వదిలిపెట్టబోదనితెలిపారు. రెబ్బన సహకార సంఘంలో పాలకవర్గ సభ్యులు అవినీతికి పాల్పడి అప్పులు తీసుకొని రైతులకు వారు తెలియకుండానే వారి పేరు మీద అప్పులను తీసుకొని మరియు చనిపోయిన రైతులను పేరుమీద లోను రెన్యువల్ చేసి రైతు రుణమాఫీలను కాజేయడం అదేవిధంగా అప్పులను క్లియర్ చేసిన ఇక్కడ అదేవిధంగా పెండింగ్‌గా ఉండడంతో ఇతర బ్యాంకులలో లోన్లు మాఫీ కాక రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రైతులను నట్టేట ముంచిర్రని రైతులకు రుణామాఫీ అయ్యేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఒక్క రుణమాఫీ మాత్రమే కాదు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, డిక్లరేషన్లు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు జరపాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఒక్కటై కాంగ్రెస్ 420 హామీలను ప్రజలూ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ జరిగే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని అన్నారు.. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయాల్సిందే'ఖరీఫ్ సీజను దాటిపోతుందని రైతుబంధు ను కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.రెబ్బెన సహకార సంఘంలో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి. జిల్లా కార్యదర్శి కుందారపు బాలకృష్ణ మండల ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, జగన్నాథ ఓదెలు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇగురపు సంజీవ్ వెలసి మోర్చ మండల అధ్యక్షులు డోంగిరి నందకిషోర్. గోలేటి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేష్. ఉపాధ్యక్షులు జటంగుల శ్రీశైలం. కుందారపు నాగేష్ వడ్లూరి లింగయ్య మస్కా లక్ష్మణ్. పోతురాజుల నారాయణ. బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు

# రైతులను రెచ్చగొట్టి ధర్నాలు

**– కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతికిచ్చిన బిఆర్ఎస్**

**– ఎమ్మెల్సీ కోదండరాం ఘాటు విమర్శలు**

హైదరాబాద్ : రైతులను కొందరు రెచ్చగొట్టి ధర్నాలు చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో కోదండరాం విరీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త ప్రభుత్వానికి చిప్ప చేతిలో పెట్టి పోయిందని విమర్శించారు. రుణమాఫీ చాలామందికి అయిందని... కొన్ని టెక్నికల్ ఇబ్బందులతో కొందరికి రుణమాఫీ కాలేదని చెప్పారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కట్టడాలకు గత ప్రభుత్వం పర్మిషన్ ఎందుకు ఇచ్చారంటే బీఆర్ఎస్ నాయకుల వద్ద సమాధానం లేదని అన్నారు. హైడ్రా విషయంలో తమకి మినహాయింపు ఇవ్వమని బీఆర్ఎస్ నేతలు కోరడం విచిత్రంగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం చెరువులను నాశనం చేసిందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమ కారులను గుర్తించలేదని అన్నారు. తనకు ఎమ్మెల్సీ రావడం ఉద్యమకారులకు ఇచ్చిన గుర్తింపుగా చూస్తున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ ఒక పార్టీకి సంబంధించిన వ్యక్తి కాదని చెప్పారు. రాజీవ్ విగ్రహం విషయంలో కత్తులు దుయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ మేధావులు, ఉద్యమకారులు అని బయటకి వచ్చేవాళ్లు నిష్పక్షపాతంగా ఉండాలని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం పెడుతామని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. తాత్సారం చేయకుండా ఏకకాలంలో రుణమాఫీ చేయడం మంచి నిర్ణయమని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేస్తే అభ్యతరం ఉండదన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే అభ్యంతరమా? అని అన్నారు. తెలంగాణలోనే రైతులకు ఇచ్చే రుణాలు తక్కువే అని చెప్పారు. జనాలకి దూరం అవుతానని సెక్యూరిటీ వద్దు అన్నానని కోదండరాం వెల్లడిరచారు.తనను లోక్ సభకు పోటీ చేయమని కేసీఆర్ అడిగారు. తాను నో చెప్పానని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి సహకరిస్తామని కేసీఆర్‌కి చెప్పానని, ఆయన పట్టించుకోలేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని అన్నారు.

# ఓపెన్ కోర్సుల పోస్టర్ విడుదల



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 23(నినాదం న్యూస్):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం లో 10 వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశం కు సంబంధించిన పోస్టర్ను టాస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అశోక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సెంటర్ కోఆర్డినేటర్ తాటిపెల్లి సుభాష్ బాబు , అసిస్టెంట్ కోఆర్డినేటర్ హేమంత్ షిండే పాల్గొన్నారు.ఈ సందర్భంగా టాస్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ అశోక్ మాట్లాడుతూ.. చదువుకోవలసిన వయసులో వ్యక్తిగత కారణాలవల్ల, ఇతర కారణాల వల్ల చదువు పూర్తి చేసుకోలేకపోయినవారు ఓపెన్ విధానం ద్వారా పదవ, ఇంటర్మీడియట్ ప్రవేశం పొంది పూర్తి చేయుటకు తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం ఒక చక్కని అవకాశాన్ని కల్పించింది. 31 ఆగస్టు నాటికి 14 సంవత్సరాలు నిండినటువంటి వారు, ఎలాంటి విద్యార్హతలు లేకున్నా , చదవడం రాయడం వచ్చినటువంటి వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. సెంటర్ కోఆర్డినేటర్ సుభాష్ బాబు మాట్లాడుతూ.. సెప్టెంబర్ పదిలోగా స్థానిక జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో సంప్రదించి దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా సూచించారు.



# మోస్ట్ పాపులర్ నటుడిగా ప్రభాస్

## మీడియా సంస్థ ఆర్మాక్స్ వెల్లడి

ప్రస్తుతం ప్రభాస్ పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఇప్పడీ స్టార్ హీరో మరో ఘనత దక్కించుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోల జాబితాలో మరోసారి టాప్‌లో నిలిచారు. తాజాగా ఆర్మాక్స్ జులై నెలకు సంబంధించి దేశవ్యాప్తంగా మోస్ట్ పాపులర్ స్టార్‌ల జాబితాను విడుదల చేసింది. ఇందులో ప్రభాస్ అగ్రస్థానంలో నిలిచారు. మే, జూన్ నెలల్లో టాప్ వన్‌లో ఉన్న ప్రభాస్.. జులైలోనూ అదే స్థానంలో ఉన్నారు.

కల్కి విడుదల నేపథ్యం లో గత రెండు నెలలుగా ప్రభాస్ పేరు ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చిన సందర్భంగా పలు వీడియోలు ఎక్స్‌లో సంద డిగా మారాయి. ఈ నేపథ్యంలో మూడోసారి కూడా ప్రభాస్ టాప్ వన్‌లోనే ఉన్నారు. ఆర్మాక్స్ జులై జాబితాలో విజయ్ రెండులో, షారుక్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నారు. ప్రభాస్ -నాగ్ అశ్విన్ కాంబినేషన్‌లో వచ్చిన 'కల్కి' తాజాగా ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారమవుతోంది.

# క్లైమాక్స్ చిత్రీకరణలో పుష్ప-2

నినాదం సినిమా



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ నటిస్తున్న ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సినిమా అప్‌డేట్ గురించి ఎదురుచూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం ఆసక్తికర వార్త ఒకటి ఫిలింనగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం పుష్ప ది రూల్ క్లైమాక్స్ ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. అంతేకాదు మేకర్స్ స్పెషల్ సాంగ్ షూట్ చేయడానికి రెడీ అవుతుండగా.. క్లైమాక్స్ షూట్‌తో అగ్రభాగం షూట్ పూర్తి కానుందట. చివరి షెడ్యూల్‌లో స్పెషల్ సాంగ్‌ను చిత్రీకరించనున్నట్టు ఇన్‌సైడ్ టాక్. పూర్తయిన తర్వాత సాంగ్ షూట్‌పై నిర్ణయం తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. మూవీని డిసెంబర్ 6న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. రిలీజ్ అప్‌డేట్ పోస్టర్‌లో బన్నీ పుష్పరాజ్‌గా కత్తి పట్టుకుని ఊరమాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు

# ప్రభాస్‌పై అర్షద్ వార్సీ వ్యాఖ్యలు

## చర్యలు తీసుకోవాలంటూ మంచు విష్ణు లేఖ



కల్కి 2898 ఏడీ' సినిమాలో ప్రభాస్ పాత్ర గురించి తక్కువ చేస్తూ బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ మాట్లాడిన తీరుపై ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులు స్పందించి ఖండించారు. తాజాగా మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ మా అధ్యక్షుడు మంచు విష్ణు ఈ విషయంలో మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసి యేషన్‌కు లేఖ రాశారు. 'కల్కి 2898 పై తన అభిప్రాయాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అర్షద్ వార్సీ పంచుకున్నారు. అయితే ఈ క్రమంలో ఆయన ప్రభాస్ పాత్ర గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడి యాలో వైరల్ అయ్యాయి. అవి టాలీవుడ్ నటుడు, అభిమానుల మనోభావాల్ని దెబ్బతీసేలా ఉన్నాయని అధ్యక్షురాలు పూనమ్ ధిల్లాన్‌కు రాసిన లేఖలో మంచు విష్ణు పేర్కొన్నారు. 'ప్రతి వ్యక్తికి వారి అభిప్రాయాలను వ్యక్తపరిచే హక్కు ఉంది. దాన్ని మేమూ గౌరవిస్తున్నాం. కానీ, అర్షద్ వ్యాఖ్యలు ప్రభాస్‌ను తక్కువ చేసేలా ఉన్నందుకు బాధపడుతున్నాం. సోషల్ మీడియా ఇలాంటి విషయాలు త్వరగా వైరల్ అవుతాయి. ఆ విషయాన్ని అందరూ గమనించాలి. మాటకు చాలా శక్తి ఉంటుంది. అది ఇద్దరి మధ్య బంధాలను బలపరచగలదు, గొడవలూ సృష్టించగలదు. అర్షద్ కామెంట్స్ నెగెటివిటీని తీసుకొచ్చేలా ఉన్నాయి. నటీనటుల మధ్య ఐక్యత, గౌరవం కోసం ఎప్పుడూ ముందుండే అసోసియేషన్ అర్షద్ వ్యాఖ్యలపై స్పందిస్తుందని నమ్ముతున్నాం. మీ మద్దతు కోసం ఎదురుచూస్తున్నాం. భవిష్యత్తులో ఇలాంటి కామెంట్స్ చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతాలతో, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని అందరూ గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతను కాపాడుకుందాం అని తన లేఖలో మంచు విష్ణు అన్నారు.

# ఐటమ్ సాంగ్‌లను రిజెక్ట్ చేస్తున్న శోభిత ధూళిపాళ్ల?



టాలీవుడ్ నటి శోభిత ధూళిపాళ్ల మరికొన్ని రోజుల్లో అక్కినేని కుటుంబంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ భామ పెళ్లి కాకముందే ఫ్యూచర్‌లో తన సినిమాలు ఎలా ఉండాలో డిసైడ్ చేసుకుం టుంది. ఈ క్రమంలోనే సినిమాలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నాగ చైతన్యతో పెళ్లి అనంతరం స్పెషల్ సాంగ్‌లలో నటించ నని చెప్పినట్లు తెలుస్తుంది. బాలీవుడ్ దర్శ కుడు ఫర్హాన్ అక్తర్, రణ్‌వీర్ సింగ్ కాంబోలో వస్తున్న డాన్ 3 సినిమాలో ఐటం సాంగ్ కోసం శోభితను సంప్రదించగా.. ఈ ఆఫర్‌ను రిజెక్ట్ చేసినట్లు సమాచారం. అయితే ఈ సినిమా కోసం ఇంకా ఏదైనా రోల్ ఉంటే చేస్తాను అని శోభిత అడిగినట్లు తెలుస్తుంది. మరోవైపు నాగ చైతన్య, శోభిత ధూళిపాళ్ల డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. చైతూ ప్రస్తుతం తండేల్ సినిమాతో బిజీలో ఉండగా.. శోభిత పలు వెబ్ సిరీస్‌ల లో నటిస్తుంది. ఈ సినిమాలు కంప్లీట్ అయ్యాక వీరిద్దరు వెడ్డింగ్ ప్లాన్ ఉంటుందని సమాచారం.

# హను-మాన్ హీరో మిరాయ్



'హను-మాన్'తో పాన్ ఇండియా సక్సెస్ అందుకుని, సూపర్ హీరో క్రేజ్‌ని సొంతం చేసుకున్న యంగ్ హీరో తేజ సజ్జా మరో పాన్ ఇండియా మూవీ 'మిరాయ్' తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్‌లో తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తునారు. శుక్రవారం తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'మిరాయ్' మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ని రిలీజ్ చేశారు. పోస్టర్ విషయానికి వస్తే.. సినిమాలో తేజ సజ్జా పాత్రలోని కరేజియస్ స్పిరిట్‌ని హైలైట్ చేస్తూ పోస్టర్ అద్భుతంగా ప్రజెంట్ చేశారు. పోస్టర్‌లో తేజ సజ్జా మండుతున్న ఐరెన్ రాడ్‌ను పట్టుకుని పైకి చూస్తున్నట్లు టెర్రిఫిక్‌గా కనిపిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిలో చిక్కుకుపోయినప్పటికీ ఇంటెన్స్‌గా వున్నారు. బ్యాక్ డ్రాప్‌లో వెనుక ఒక పురాతన దేవాలయం ఉంది. ఈ పోస్టర్ ప్రేక్షకులని ఆకర్షించడమే కాకుండా.. సినిమాపై భారీగా అంచనాలను పెంచేస్తోంది. తేజ సజ్జా చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా కోసం బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారనేది ఈ బర్త్‌డే స్పెషల్ పోస్టర్‌లో స్పష్టంగా తెలుస్తోంది. న్యూ వరల్డ్‌ని క్రియేట్ చేయడంలో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని నైపుణ్యం ఎలాంటిదో ఇప్పటికే ప్రేక్షకులకు తెలుసు. మరో అద్భుతాన్ని ఆయన సినిమాతో ప్రేక్షకులకు చూపించబోతున్నారని, అత్యున్నత స్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఈ సినిమా టెక్నికల్‌గా టాప్ క్లాస్‌లో వుండబోతోందని మేకర్స్ చెబుతున్నారు. తేజ సజ్జ, మంచు మనోజ్ పాత్రలను పరిచయం చేసిన ఫస్ట్-లుక్ పోస్టర్లు, గ్లింప్స్‌లకు ట్రెమండస్ రెస్పాన్స్ రావడమే కాకుండా.. సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ కొత్త పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. కార్తీక్ ఘట్టమనేని సినిమాటోగ్రఫీతో పాటు డైలాగ్ రైటర్ మణిబాబు కరణంతో కలిసి స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. గౌరహరి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగాల ఈ చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741